నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com

ప్రజల మనిషి జహంగీర్‌ని గెలిపించండి

నవతెలంగాణ-నాంపల్లి



భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి, ప్రజల మనిషి ఎండి జహంగీర్‌ని మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను కోరారు. ప్రజల గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే ప్రజా సమస్యలను పరిష్కారం కావాలంటే ప్రాజెక్టుల కోసం రైతుకు గిట్టుబాటు ధర కోసం కార్మికుల వేతనాల కోసం పోరాటం చేసే ఎండి జహంగీర్‌ని గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కర్నే వెంకన్న, ఇరిగి వెంకటయ్య, నరసింహ, శ్రీను, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

బీజీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నకిరేకల్

మండ లంలోని చందుపట్ల గ్రామానికి చెందిన నిరుపేద కొత్తపల్లి సాలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం బీజీఆర్ ఫౌండేషన్ చైర్మెన్ బచ్చుపల్లి గంగాధర్‌రావు కుటుంబ సభ్యులను పరావ ర్శించి రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, బీజీఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగురుజు రాధాకృష్ణ, జిల్లా ప్రవీణ్, కొత్తపల్లి సైదులు, జిల్లా సంతోష్, కోటగిరి నాగరాజు, జిల్లా శ్రీను, కొత్తపల్లి నగేష్ తధితరులు పాల్గొన్నారు.

అవకాశవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే

- కమ్యూనిస్టులు గెలిపే ప్రజల గెలుపు
- అవకాశవాద రాజకీయాలను తరిమికొట్టాలి
- ధనబలం, ప్రజాబలం మధ్య భువనగిరిలో పోటీ
- సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి



నవతెలంగాణ-మునుగోడు

అవకాశవాదులకు, మతోన్మాదులకు వ్యతిరేకంగా పోరాడేది ఎర్రజెండానే అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని కల్వలపల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అనునిత్యం పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. భువనగిరి గడ్డపైన సీపీఐ(ఎం) గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు.పదేండ్లుగాదేశాన్ని పాలిస్తున్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రయివేట్‌పరం చేస్తూ దేశంలో ఎన్నడు లేని విధంగా నిరుద్యోగ్యాన్ని పెంచి పోషించిందని తెలిపారు.వీర తెలంగాణ రైతాంగసాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు.భువనగిరి పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలలో ఒకపక్క ధనబలంతో వస్తున్న అభ్యర్థులకు, మరోపక్క ప్రజల బలంతో వస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అనే అని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగం రక్షించాలన్నా, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలన్నా కేంద్రంలో బీజేపీని సాగనంపాలని కోరారు.దేశాన్ని హిందూదేశంగా మార్చి మనువాదరాజ్యాంగాన్ని అమలు చేసేందుకు బీజేపీ కుట్ర చేస్తుందన్నారు. రాముడు పేరుతో రాజకీయాలు చేస్తూ కులమతాల మధ్య చిచ్చులు పెట్టి, మతవిద్వేషాలను రెచ్చగొడుతూ హిందుత్వ పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని మండిపడ్డారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ రూపంల్ 1600 కోట్ల రూపాయల అవినీతి జరిగితే 800 కోట్ల రూపాయలు బీజేపీకి చేరాయన్నారు.ఈ బాండ్స్ చట్టవిరుద్ధమైనవని తమ పార్టీ ఆధ్వర్యంలో పోరాడామన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు. విద్యారంగానికి కేవలం 0.4శాతం మాత్రమే నిధులు కేటాయించారని విద్యను పూర్తిగా ప్రయివేటీకరణ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, మండల కమిటీ సభ్యులు వీరమల్లు, సాగర్లమల్లేశ్, వంటెపాక అయోధ్య పాల్గొన్నారు.

దేశానికి పట్టిన మోడీ గ్రహణానిన వదిలించాలి

- పార్లమెంట్ ఎన్నికలో లౌకికశక్తులను గెలిపించాలి
- నేడు మిర్యాలగూడలో సీపీఐ(ఎం) పార్లమెంట్ స్థాయి విస్తృత సమావేశం
- విలేకర్లల సమావేశంలో మాజీ జూలకంటిరంగారెడ్డి



నవతెలంగాణ-మిర్యాలగూడ

దేశానికి పట్టిన మోడీ గ్రహణం వదిలించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో మోడీ ప్రజల సంపదను కొద్దిమంది బడా వ్యాపారులకు అప్పజెప్పి దోచుకుతిన్నారని, ఇప్పుడు దొంగే దొంగ దొంగ అనే రీతిలో దయ్యాలు, వేదాలు అల్లుతూ మోడీ వ్యవహారం ఉన్నదని ఆరోపించారు. దేశంలో మోడీ పీడ తొలగించేందుకు ఇండియా కూటమి పనిచేస్తున్నదన్నారు. మోడీ మరోసారి గెలిస్తే రాజ్యాంగం పూర్తిగా రద్దు అవుతుందని, ప్రజాస్వామ్యం ఖుని అవుతుందన్నారు. బీజేపీలో చేరితే అంతా నిజాయితీ పరులు అవుతున్నారని, ఆ పార్టీలోనే అత్యధిక మంది అభ్యర్థులపై అవినీతి, అక్రమాలు, క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. 10 ఏండ్ల కాలంలో మోడీ దేశాన్ని అభివృద్ధి చేయకుండా అప్పుల్లో నెట్టారన్నారు. కేవలం మాటలతో కాలం వెళ్లదీసే బిజెపి ప్రభుత్వాన్ని ఈ ఎన్నికలో ఓడించాలన్నారు. ప్రజలు చైతన్యవంతులై పార్లమెంట్ ఎన్నికల్లో వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ నెల 29 న మిర్యాలగూడలో పార్లమెంట్ స్థాయి సీపీఎం విస్తృత సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు రవి నాయక్, డా.మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, రేమిడల పరుశురాములు, కోడిరెక్క మల్లయ్య, పాల్వాయి రాంరెడ్డి, దేవయ్య, రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సాయిబాబా వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ షిరిడీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 29, 30వ తేదీలలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహి స్తున్నట్లు అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 29న సాయినాథునికి అభిషేకం, గోపూజ, కొండూరి పద్మావతి గారిచే సౌందర్యలహరి పారాయణం, దక్షిణామూర్తి స్తోత్రం, అమ్మవారికి పుష్పార్చన, 30న మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం 18 కళశాలతో హోమం అన్న ప్రసాద వితరణ సాయినాధుని ఊరేగింపు తదితర కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ట్రస్ట్ సభ్యులు, దేవాలయ పురోహితుడు మురళీధర్ శర్మ వినయ్‌శర్మ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-మిర్యాలగూడ



మండలంలోని తడకమల్ల గ్రామంలో 1993-1994 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. సరిగ్గా 30 సంవత్సరాల కిందట పాఠశాలలో తమ చేసిన అల్లరి, తీపి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. వివిధ రంగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు 30 సంవత్సరాల తర్వాత ఒక చోటుకు చేరి తీపి జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. భవిష్యత్తులో ఎవరికి కష్టం వచ్చిన అందరూ సహకరించుకోవాలని నిర్ణయించుకున్నారు. ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులకు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము సైదులు, రమేష్, జానకిరెడ్డి, ప్రభాకర్, మల్లారెడ్డి, నాగేశ్వర్, రామస్వామి, గోపాల్, నాగిరెడ్డి, యాదగిరి, లలిత, శోభ, సంధ్యారాణి, లక్ష్మీ, శ్రీదేవి, నాగమణి, అది లక్ష్మీ, మంజుల, రమాదేవి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

నవతెలంగాణ-శాలిగౌరారం



శాలిగౌరారం మండల ంలోని సీఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహి ంచారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ కాంగ్రెస్ తోనే అభివృద్ధిసా ధ్యమన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కు మార్‌రెడ్డి శాలిగౌ రారం వాస్తవ్యుడు కనుక అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు సమరంరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు అన్యబోయిన సుధాకర్, గుని వెంకటయ్య, ధనుంజయ, బోడ విజయ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరుమాళ్ల నరేష్, ఎన్ఎస్‌యూఐ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు 24 గ్రామ పంచాయతీల నుండి కాంగ్రెస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

చందనపల్లిలో చెత్త డంపింగ్ యార్డ్ తొలగించాలి

- మంత్రి కోమటిరెడ్డికి బహిరంగ లేఖ

నవతెలంగాణ-నల్లగొండటౌన్



నల్లగొండ మండలంలోని చందనపల్లి గ్రామం వద్ద ఏర్పాటుచేసిన చెత్త డంపింగ్‌యార్డ్ వెంటనే తొలగించాలని ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున ఆదివారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి బహిరంగ లేఖ రాశారు. చెత్త పొగ వలన చుట్టూ గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురై ఇబ్బందులు పడుతున్నారన్నారు.పొగ వలన రోడ్లపై వాహనాలు వెళ్లే పరిస్థితి లేక రోజు యాక్సిడెంట్లు జరుగుతున్నాయన్నారు. తాగునీరందిస్తున్న ఉదయ సముద్రం చెరువు కలుషితమై పోతుందని పేర్కొన్నారు. ఎస్ఎల్బీసీ ఏఎమ్ఆర్పీ పానగల్లు ఉదయ సముద్రం చెరువులో ముంపు గ్రామమైన చందనపల్లి ఎంతో మోడల్ విలేజ్‌గా అభివృద్ధి చెందినదన్నారు. దాని పక్కనే ఉన్న చెత్త డంపింగ్‌యార్డ్ వలన ఆ గ్రామ ప్రజలు తీవ్రమైన అనారోగ్యానికి గురై ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని తెలిపారు. మా గ్రామ ప్రజలు సర్వస్వం కోల్పోయి భూములు కోల్పోయి జిల్లా ప్రజలందరికీ సాగు తాగునీటి అవసరాలకు సహకరించారన్నారు.చెత్త డంపింగ్ యార్డ్ తొలగిస్తామని హామీ కూడా ఇచ్చారని తెలిపారు. చెత్త డంపింగ్ యార్డ్ చుట్టూ ఉన్న ఖాజీరామారం, ఎస్టీ కాలనీ, పజ్జూరు, సూరారం, చందనపల్లి, గ్రామాల ప్రజలు దీర్ఘకాలిక రోగాల బారిన పడుతున్నారని చెప్పారు. చెత్త డంపింగ్‌లో ఎగిసిపడుతున్న వ్యర్థాలు చెత్తాచెదారం నేరుగా మంచినీటి చెరువులో పడుతున్నాయని, మున్సిపల్ అధికారులకు ఎన్ని పర్యాయములు విన్నవించినా ఫలితం లేదన్నారు.చెత్త డంపింగ్ యార్డ్ను శాశ్వత ప్రాతిపదికన తొలగించి పై గ్రామాల ప్రజల ప్రాణాలను కాపాడాలని బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

సమస్యలపై కొట్లాడేందుకు అవకాశం కల్పించాలి

- 20 ఏండ్లుగా అనేక సేవలందించా
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలి
- పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి అశోక్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యలపై కొట్లాడేందుకు నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నాను.20 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమకారుడిగా, జర్నలిస్టుగా, చరిత్రకారుడుగా, వేలమంది నిరుద్యోగులకు పాఠాలు చెప్పే అధ్యాపకుడిగా అనేక సేవలు అందించాను.సమస్యలపై కొట్లాడేందుకు అవకాశం కల్పించాలని వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి పాలకూరి అశోక్‌గౌడ్ కోరారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని ఎస్‌బీఆర్‌గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.వేల మంది పేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీలు ఇస్తూ విద్యను అందించాన్నారు. పదేండ్లుగా నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వాలను లెక్క చేయకుండా పోరాటం చేస్తున్నా.కానీ దాని ఫలితంగా గత ప్రభుత్వంలో నాపై పదుల సంఖ్యలో క్రిమినల్ కేసులు పెట్టి వేధించిందన్నారు. చంచలగూడ జైలులో పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు.అయినా లెక్క చేయకుండా నిరుద్యోగుల గొంతుకగా నిలబడి కొట్లాడినట్టు తెలిపారు. గ్రూప్ -1, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ విషయంలో నిరుద్యోగులకు జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ వేలమంది నిరుద్యోగులతో కలిసి టీఎస్‌పీఎస్సీని ముట్టడించి గత ప్రభుత్వాన్ని ఎండగట్టానన్నారు. మెగా డీఎస్సీ వేయాలని, గ్రూప్- 2, గ్రూప్ 3లలో పోస్టులను పెంచాలని, పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో ఎత్తు తగ్గించాలని, జీవో నెంబర్ 46ను తొలగించాలని, గురుకుల ఉద్యోగాలను సంపూ ర్ణంగా నింపాలని, టెట్ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేస్తూ ఐదు రోజుల పాటు ఆమరణ నిరాహార దీక్ష చేసి నిరంతరం నిరుద్యోగుల పక్షాన నిలబడుతూ కేసులను లెక్కచేయకుండా అలుపెరగని పోరాటం చేశానని పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలు ఇప్పటికి అలాగే ఉన్నాయి. నిరంతరం ప్రభుత్వంపై పోరాడితేనే నిరుద్యోగుల సమస్యలు ఓ కొలిక్కి వస్తాయని ధృడ సంకల్పంతో ఉన్న నాకు, నిరుద్యోగులపై పూర్తి అవగాహన ఉందన్నారు.ఏ ప్రభుత్వం పనితీరు అయినా నిర్లక్ష్యంగానే ఉంటుందని,అందుకే నిరుద్యోగుల గొంతుకగా ప్రశ్నించేందుకు ఎమ్మెల్సీగా బరిలోకి దిగుతున్నట్టు తెలిపారు.గురుకుల ఉపాధ్యాయులు పడుతున్న మానసిక వేదనలు అంతా ఇంతా కాదు. ఒక అధ్యాపకుడిగా ఉపాధ్యాయుల బాధలేంటో తెలిసిన వాడిని. వేతనజీవులుగా పనిచేస్తున్న ప్రభుత్వఉద్యోగులకు అనేక ఇబ్బందులు ఉన్నాయన్నారు. నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యలపై కొట్లాడేందుకు అవకాశం కల్పించాలని, ఎన్నికల్లో గెలిపించాలని కోరారు.

వీరేశం, నేతిని కలిసిన తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-నకిరేకల్



నల్గొండ,ఖమ్మం,వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ఆదివారం శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మెన్ నేతివిద్యాసాగర్, ఎమ్మెల్యే వేముల వీరేశాన్ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఈ ముగ్గురికి కాంగ్రెస్ నాయకులు బచుపల్లి గంగాధర్‌రావు శాలువాలు కప్పి సన్మానించారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ప్రచార కార్యక్రమాన్ని విజయవంతం చేయండి


నవతెలంగాణ-నకిరేకల్



కాంగ్రెస్ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి చామల కిరణ్‌కు మార్‌రెడ్డి ప్రచారం ఈనెల 29న సాయ ంత్రం నియోజక వర్గంలోని నార్కట్‌పల్లి మండల కేంద్రంలో జరుగుతుందని ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. ఆదివారం పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రచార కార్యక్రమానికి పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

'పద్మశాలీలు ఐక్యంగా సమస్యలు పరిష్కరించుకోవాలి'

నవతెలంగాణ-మిర్యాలగూడ



పద్మశాలీలు ఐక్యంగా ఉండి సమస్యలు పరిష్కరిం చుకోవాలని పద్మశాలి సంఘం నాయకులు పిల్లలమర్రి రవికుమార్, తిరందాసు వేణు, పున్న రాములు, నామని సత్యనా రాయణలు పేర్కొన్నారు. ఆదివారం మిర్యాలగూడ మండలం నందిపాడ్ గ్రామంలో జరిగిన పద్మశాలి సంఘం ఎన్నికల్లో వారు పాల్గొని ప్రసంగించారు. అందరూ కలిసి సంఘా బలోపేతానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. పద్మశాలి సంఘం నందిపాడ్ నూతన అధ్యక్షులుగా రావిరాల ప్రకాష్, ప్రధాన కార్యదర్శిగా దోర్నాల శ్రీనివాస్, కోశాధికారిగా ఆంజనేయులులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో 11వ వార్డ్ సభ్యులు గోవింద్ రెడ్డి, చిలుకూరి బాలు, శ్యాం, భావండ్ల పాండు స్టీరింగ్ కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-వేములపల్లి

మండ లంలోని సల్కునూరు క్రాస్ రోడ్డు వద్ద గల శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2000-01 పదవ తరగతి బ్యాచ్‌కి చెందిన విద్యార్థులు ఆది వారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలోని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రమశిక్షణ సంస్కృతి సంప్రదాయాలు అలవర్చుకోవాలని వాటిని కాపాడుకోవాలని అన్నారు. చిన్ననాటి స్నేహాన్ని మరవకుండా ఒకరినొకరు కష్టసష్టాల్లో పాలుపంచుకోవాలన్నారు. ఇదేవిధంగా విద్యార్థులు అందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సంతోషిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, ముఖ్య అతిథులు భూపతిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, శ్రీనివాసరెడ్డి నాగయ్య, శ్రీనివాస్ యాదవ్, జానయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

'కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ రాజీలేని పోరాటాలు'

నవతెలంగాణ-నాగార్జునసాగర్



కార్మికుల హక్కుల కోసం సీఐటీయూ రాజీలేని పోరాటాలు నిర్వహిస్తోందని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎస్.కె బషీర్ అన్నారు. ఆదివారం నాగార్జునసాగర్ దొడ్డి కొమరయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బషీర్ మాట్లాడుతూ.. 1886లో చికాగో నగరంలో 8 గంటల పని దినానికై పోరాడి తమ ప్రాణాలను అర్పించిన అమరుల స్ఫూర్తితో ప్రపంచ వ్యాప్తంగా 18 గంటల పని దినాలను వ్యతిరేకించి అనేకమంది కామ్రేడ్స్ తమ ప్రాణాలను లెక్కచేయకుండా కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలు నిర్వహించిదని అన్నారు. అమర జీవుల స్ఫూర్తితో మేడే గ్రామ,గ్రామాన ఘనంగా దొడ్డి కొమరయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే సందర్భంగా ఉదయం 8 గంటలకు నాగర్జున సాగర్ నియోజకవర్గం వ్యాప్తంగా జండా ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు. కావున కార్మికులందరు ఎనిమిది గంటలకు పైలంలోని దొడ్డికొమరయ్య భవన కార్యాలయంలో పాల్గొనాలని దొడ్డి కొమరయ్య భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు కార్యదర్శులు గుజ్జుల కొండలు, గడ్డమీద రవి, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సీనియర్ నాయకులు బండారు వెంకటేశ్వర్లు, బత్తుల గోవిందు, రోశయ్య, హనుమంతు, గుజ్జుల వెంకటేశ్వర్లు, కృష్ణ, చంద్రశేఖర్, అంజి, వెంకటమ్మ, సుబ్బారావు, శాంత, ప్రేమ్, మోహన్, రాజేష్,యాదయ్య, రామారావు, తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఎస్కే జాంగిర్ ఇటీవల గుండెపోటుతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి గారు శనివారం రాత్రి జాంగిర్ నివాసానికి వెళ్లి జాంగిర్ భార్య, పిల్లలను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాంగిర్ మృతి చెందడం ఎంతో బాధాకరమని గ్రామానికి రెండుసార్లుగా ఉపసర్పంచిగా ప్రజలకు సేవలు అందించారని అన్నారు. కుటుంబ సభ్యులు ఎవరు కూడా అధైర్య పడవద్దని మీకు మేము అండగా ఉంటామని అన్నారు.

బీజేపీకి బీఆర్ఎస్ బీ టీం

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



బిజెపి పార్టీకి బిఆర్ఎస్ పార్టీ బీటీంగా వ్యవహరిస్తుందని ఇందుకు నిదర్శనం స్వయానా ఓ మాజీ ముఖ్యమంత్రి కొడుకు కేటీఆర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు సాక్ష్యం అని కొండమల్లేపల్లి వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయేట టువంటి పార్లమెంటు ఎన్నికల వాటి ఫలితాలపై కేటీఆర్ చేసినటువంటి వాక్యాలు అర్థరహితమని కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి రాదు బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని అనడం కేటీఆర్ మాటల వెనుకున్న అంతర్యం బిజెపి పార్టీకి టిఆర్ఎస్ పార్టీ బీటీంగ్ గా వ్యవహరిస్తుందని తాను చేసిన వ్యాఖ్యలలోనే నిజం దాగి ఉందని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఒక్క మహిళకు కూడా మంత్రివర్గంలో స్థానం కల్పిం చకుండా రజాకార్ల , దొరల పరిపాలన లాగా ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకొని అప్పుల పాలు చేసి పరిపాలించారని అన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కెసిఆర్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ఇప్పుడు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులలోనే ప్రజాపాలనను ప్రజలకు చేరువలో చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ఎస్ పార్టీ కాళీ అయిపోయిందని ఇక రాష్ట్ర ప్రజలు ఎవ్వరు కూడా బిఆర్ఎస్ నీ నమ్మరన్నారు.

నిరుద్యోగుల గొంతుకగా ప్రశ్నించేందుకు ఎమ్మెల్సీగా పోటీ

- పాలకూరి అశోక్ కుమార్

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నిరుద్యోగుల ఉద్యోగుల సమస్యలపై కొట్లాడేందుకు నల్గొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని ప్రముఖ విద్యావేత్త పాలకూరి అశోక్ కుమార్ తెలిపారు. ఆదివారం పట్టణంలో ని ఎస్బిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులు ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారని కానీ ప్రభుత్వాలు ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నారనిఆరోపించారు. గత 20 ఏళ్లుగా తెలంగాణ ఉద్యమకారుడిగా,జర్నలిస్టుగా,చరిత్రకారుడుగా,వేలమంది నిరుద్యోగులకు పాఠాలు చెప్పే అధ్యాపకుడిగా అనేక సేవలు అందించానని వేల మంది పేద విద్యార్థులకు ఫీజుల్లో రాయితీలు ఇస్తూ విద్యను అందించానని అన్నారు. గత పది సంవత్సరాలుగా నిరుద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తున్నాని దాని ఫలితంగా నాపై పదుల సంఖ్యలో క్రిమినల్ కేసులు పెట్టి వేధించింది చంచలగూడ జైల్లో పెట్టి అనేక ఇబ్బందులకు గురి చేశారని అన్నారు.గ్రూప్-1, గ్రూప్-2 పరీక్షల నిర్వహణ విషయంలో నిరుద్యోగులకు జరిగిన అన్యాయాన్ని వ్యతిరేకిస్తూ వేలాది మంది నిరుద్యోగులతో కలిసి టిఎస్ పి ఎస్ సి ముట్టడించి మెగా డిఎస్సీ వేయాలని పోస్టులు పెంచాలని ప్రభుత్వంపై ఒత్తిడి చేయడం జరిగిందన్నారు. గురుకుల ఉద్యోగాలను సంపూర్ణంగా నింపి టెట్ నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేస్తూ ఐదు రోజులపాటు ఆమరణ నిరాహార దీక్ష చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు ఓ కొలిక్కి వస్తాయని ధృడ సంకల్పంతో ఉన్న నాకు, నిరుద్యోగులపై పూర్తి అవగాహన ఉందన్నారు. నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యలపై కొట్లాడేందుకు అవకాశం కల్పించాలని నిరుద్యోగులను కోరారు. ఈ కార్యక్రమంలో కిరణ్, నవీన్ సురేష్,శ్రీనివాస్, శోభ, మంజుల, రాధికా, హైమావతి, రాణి, ముత్యం, మహేష్ విగ్నేష్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com

మేడేను జయప్రదం చేయండి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రపంచవ్యాప్తంగా జరగబోయే 138వ మేడే పండుగ దినోత్సవాన్ని కార్మికులు జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన వివిధ కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకొచ్చి 29 కార్మిక చట్టాలను నాలుగుకోడ్‌లుగా విభజించి కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు.కార్మిక వర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను ఎన్డీఏ ప్రభుత్వం కాలరాస్తుందని, యాజమాన్యానికి అనుకూలంగా చట్టాలు తయారుచేసిన బీజేపీకి వ్యతిరేకంగా జాతీయ లేబర్ కమిషనర్ సిఫారసులకు వ్యతిరేకంగా సీఐటీయూ దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు.దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరం చేసి డీజిల్, పెట్రోల్ ధరలు నిత్యావసర వస్తువుల ధరలు అధికంగా పెంచి వాటిని ఆధాని,అంబానీలకు దారాదత్తం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి యావత్ కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పాలన్నారు.ఈ సమావేశంలో మన్నెం లింగయ్య, సత్తిరెడ్డి, వెంకన్న, సైదులు, నాగరాజు, శ్రీనివాస్, కొండలు, తదితరులు పాల్గొన్నారు.

సత్తెమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.2 లక్షల విరాళం

నవతెలంగాణ-కోదాడరూరల్



మండలపరిధిలోని ఎర్రవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న మాదిగ కులస్తుల ఆరాధ్య దైవమైన సత్తెమ్మతల్లి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు భాష బోయిన భాస్కర్‌రావు వారి తల్లిదండ్రులు జానకి రామయ్య అనసూర్యమ్మల జ్ఞాపకార్థం రూ. 2లక్షలను విరాళంగా ఆదివారం అందజేశారు. తాజా మాజీ సర్పంచ్ వీరేపల్లి సుబ్బారావు ముత్యా లమ్మ ఆలయ నిర్మాణం చేయించనున్నారు. ఆ ఆలయా నిర్మా ణాలకు పూజలు చేసి శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతు గ్రామంలో నిర్మించే ఆలయ అభివృద్ధికి తమవంతుగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో మాదిగ కులపెద్దలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ప్రజాగొంతుక జహంగీర్‌ను ఎంపీగా గెలిపించండి

- పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించండి
- కమ్యూనిస్టులతోటే అభివృద్ధి సాధ్యం
- సీపీఐ(ఎం) రాష్ట్రకార్యదర్శి వర్గ సభ్యులు మల్లులక్ష్మీ

నవతెలంగాణ-తిరుమలగిరి

మతోన్మాద బీజేపీని ఓడించి, కమ్యూనిస్టులను గెలిపించాలని దాని ద్వారానే భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి అవుతుందని, ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు.ఆదివారం తిరుమలగిరి పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆపార్టీ పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జహంగీర్ 35 ఏండ్లుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతూ తాగునీరు, సాగునీరు మూసీ నదిని ప్రక్షాళన చేయాలనే ఉద్దేశంతో అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. నీతి, నిజాయితీతో కూడిన రాజకీయాలు చేస్తూ ప్రజా పోరాటాలే తన దినచర్యగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటున్న వ్యక్తి అన్నారు. భువనగిరి గడ్డ కమ్యూనిస్టుల అడ్డా అని కమ్యూనిస్టులు నడయాడిన ఈ గడ్డలో వారి వారసత్వాన్ని పునికి పుచ్చుకొని ప్రజా నాయకునిగా ప్రజల మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి అన్నారు.పార్టీ పోరాటాల ఫలితంగా పేదలకు భూములు,ఇళ్లస్థలాలు సాధించిపెట్టారన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదని ఉన్నత వర్గాలకు దోచిపెడుతూ అంబానీ,ఆధానిలకు ప్రభుత్వరంగ సంస్థల్ని అమ్ముతున్నారని తెలిపారు.మతం పేర, దేవుళ్ళ పేర విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాడన్నారు.దుర్మార్గమైన పాలనకు గోరి కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు మేలుకోకపోతే భారత రాజ్యాంగాన్ని మార్చి దాని స్థలంలో మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతాంగం గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడతా ఉంటే నల్ల చట్టాలు తేవాలని చాలా ప్రయత్నాలు చేశాడన్నారు.దానికి రైతాంగం వేలాదిమంది దేశ నడిబొడ్డులో 13 నెలల పాటు సుదీర్ఘ పోరాటం తర్వాత దిగొచ్చి ముక్కు చెంపలు వేసుకుని



మోడీ దిగివచ్చి నల్లచట్టాల్ని పోరాట ఫలితంగా వెనక్కు తీసుకున్నాడని గుర్తు చేశారన్నారు.నేడు ప్రజలు వాటిని అనుభవిస్తున్నారన్నారు. ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న జహంగీర్ సుత్తి కోడవలి నక్షత్రం గుర్తుపైన రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం.రాంబాబు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, శాఖ కార్యదర్శి నిర్మల యాకయ్య, నాయకులు కడెంలింగయ్య, సంకనపెల్లి సత్యనారాయణరెడ్డి, భిక్షం, వనం సోమయ్యతదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-అర్వపల్లి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా మొదటి దశ పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వ్యతిరేకంగా ఓట్లు వేసి తమ నిరసన వ్యక్తం చేస్తున్నారని, ఈ పార్లమెంట్‌లో ఎన్నికల్లో బీజేపీ ఓడిపోవడం ఖాయమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ అన్నారు.అర్వపల్లి మండలం రామన్నగూడెంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. పదేండ్ల బీజేపీ పాలనలో ఆర్థిక అసమానతలు పెరిగిపోయాయని పేదలపై భారాలు మరిన్ని పెరిగాయన్నారు.నల్లధనం తీసుకొస్తారని హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం పెద్దఎత్తున అవినీతికి ఆస్కారం ఇచ్చే విధంగా పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. ఎలక్టోరల్ బాండ్ల పేరుతో వేలాది కోట్ల రూపాయలను బీజేపీ తమ ఖాతాలో వేసుకుందని స్వయాన సుప్రీంకోర్టు చెప్పిందన్నారు.ఈ పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాద కాంగ్రెస్ పార్టీని, మతతత్వ బీజేపీని ఓడించి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని



కోరారు. 75 ఏండ్ల స్వతంత్ర భారతదేశంలో కాంగ్రెస్ అత్యధిక కాలం దేశాన్ని పరిపాలించిన దేశంలో అభివృద్ధి మాత్రం జరగలేదు ఇప్పుడు బీజేపీ పదేళ్ల అధికారంలో ఉండి కూడా ఏమీ చేయలేదన్నారు.సంపన్నులకు వరాలు.. పేద ప్రజలపై భారాలన్న విధంగా ప్రభుత్వరంగ సంస్థలన్నింటిని కార్పొరేట్లకు అప్పజెప్పా సంపన్నులకు లక్షల కోట్ల రూపాయల రుణాలను బీజేపీ ఇస్తుందన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామని తెలిసి ప్రధాని మోడీ మత విద్వేషాలను రెచ్చగొడుతూ ముస్లిముల వ్యతిరేక ప్రచారాన్ని చేస్తున్నాంన్నారు.అసలు దేశానికి నష్టం చేసింది బీజేపీని విమర్శించారు.భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో వందల కోట్ల రూపాయలు ఉన్న అభ్యర్థులు పోటీలో ఉన్నారని, నిత్యం ప్రజల తరపున పోరాటాలు చేస్తూ నీతి, నిజాయితీ విలువలకు కట్టుబడి ఉన్న ప్రజా నాయకుడు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్,శిగ వెంకన్న, వజ్జే సైదులు,బొడ్డుసైదులు, మానస భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్రంలో బీజేపీని ఓడించాలి

నవతెలంగాణ-మునగాల

ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ ప్రభుత్వాన్ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బుర్రి శ్రీరాములు కోరారు.ఆదివారం నేలమర్రి గ్రామంలో పార్టీ గ్రామ శాఖ సమావేశం రాంబాబు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వ పార్టీ బీజేపీని ఓడించి లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని సూచించారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పదేండ్ల కాలంలో రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను అవలంబించిందన్నారు. రైతులకు వ్యతిరేకంగా మూడు నల్లచట్టాలను తెచ్చిందన్నారు. చట్టాలకు వ్యతిరేకంగా రైతులు 13 నెలల పాటు ఆందోళనలు నిర్వహించారని చెప్పారు దీంతో బీజేపీ ప్రభుత్వం ఆ చట్టాలను వెనుక్కు తీసుకోకతప్పలేదన్నారు. రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. పజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చందా చంద్రయ్య, పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం,చివ్వెంల మండల కార్యదర్శి బచ్చలకూర రామ్ చరణ్,మండవ వెంకటాద్రి, మామిడి గోపయ్య, గ్రామ శాఖ కన్వీనర్ బట్టుపల్లి ఉ పేందర్, శాఖా కార్యదర్శులు జీడయ్య, కోటయ్య, సుధాకర్, సికిందర్, నరేష్, వెంకన్న, లింగయ్య,రమణయ్యసుందరయ్య, రామాంజనేయులు గోపయ్య పాల్గొన్నారు.



చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని లక్ష మెజార్టీతో గెలిపించాలి

- ఎమ్మెల్యేలు రాజగోపాల్‌రెడ్డి, మందులసామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి

కాంగ్రెస్ భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్‌రెడ్డికి తుంగతుర్తి నియోజకవర్గం నుంచి లక్ష మెజార్టీ ఇవ్వాలని ఆ పార్టీ భువనగిరి లోక్‌సభ నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జి మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి,తుంగతుర్తి ఎమ్మెల్యే మందులసామేలు పిలుపునిచ్చారు. శనివారం రాత్రి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద జరిగిన కాంగ్రెస్ ర్యాలీ, ఎన్నికల ప్రచార సభలో వారు మాట్లాడారు. పదేండ్లుగా రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్‌కు గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైతే ప్రజలు 50వేల ఓట్ల మెజార్టీతో మందుల సామేలును గెలిపించారో అదేవిధంగా కిరణ్‌కుమార్‌రెడ్డిని తుంగతుర్తి నియోజకవర్గం నుండి లక్ష ఓట్ల మెజార్టీ ఇవ్వాలని కోరారు.కిరణ్‌కుమార్‌రెడ్డి తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన వ్యక్తి కాబట్టి ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే తుంగతుర్తి నియోజకవర్గాన్ని తాను బాధ్యత తీసుకొని ఎమ్మెల్యే సామేలు సహకారంతో, రాష్ట్ర ముఖ్యమంత్రి చొరవతో అభివృద్ధి చేస్తారన్నారు.భువనగిరి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధాని



కావాలంటే భువనగిరి నుండి చామల కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. తుంగతుర్తి నియోజకవర్గంలో గత పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలకు వ్యతిరేకంగా ప్రజలు స్పందించి ఓట్లు వేశారని చెప్పారు. నేడు నియోజకవర్గంలో ప్రజలు ఎంతో ప్రశాంతంగా ఉంటున్నారన్నారు.ఎన్నికల్లో గెలిపించి తమ సత్తా నిరూపించాలని కోరారు.కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గ బిడ్డగా తాను ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, ప్రజలు తనను ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.తనను గెలిపిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నియోజక వర్గ ఇన్‌చార్జి రాజగోపాల్‌రెడ్డి ,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి సహకారంతో నియోజవర్గానికి రూ.250 కోట్ల నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు.ముందుగా తిరుమలగిరి పాతబస్తీలోని గాంధీనగర్ నుండి తెలంగాణ చౌరస్తా వరకు దాదాపు 3,000 మందితో బాణా సంచాలు కాలుస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వై.నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిలాల్, మున్సిపాలిటీ అధ్యక్షుడు పేరాల వీరేష్, మాజీ వైస్‌ఎంపీపీ సుంకరి జనార్దన్, దుంపల కృష్ణారెడ్డి, దాచేపల్లి వెంకన్న, కందుకూరు లక్ష్మయ్య, మూలరవీందర్‌రెడ్డి, సంకేపల్లి కొండల్‌రెడ్డి, తిరుమణి యాదగిరి,రవినాయక్, ఫత్తేపురం సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేట్లను మోసం చేసిన బీఆర్ఎస్

- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి
- మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలి
- అభ్యర్థి తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజలను,గ్రాడ్యుయేట్‌లను మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో క్యాండిడేట్లు దొరికే



పరిస్థితి లేదని మాజీమంత్రి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక రెడ్‌హౌస్‌లో ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న మద్దతు కోరుతూ మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.రాబోయే గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న భారీ మెజారిటీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.మే 3న నిర్వహించే నామినేషన్ కార్యాక్రమనికి సూర్యాపేట, తుంగతుర్తి ప్రాంతాల నుండి పెద్దఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొంటారని వెల్లడించారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రతి ఓటరును కలిసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ చెప్పింది చేస్తదని, చేసేది చెప్తుందని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందన్నారు. ఖమ్మం, వరంగల్, నల్లగొండ గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్) మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థిగా తనను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నుండి గ్యాడ్యుయేట్ ఎమ్మెల్సీ గా పోటీలో నిలబడుతున్నానని తెలిపారు.వచ్చే నెల 27న జరిగే గ్యాడ్యుయేట్ ఎన్నికలలో సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల నుండి ఓటర్లు కాంగ్రెస్‌కు మొదటి ప్రాధాన్యత ఓటేసి అత్యధిక మెజారిటీ వచ్చేలా కృషి చేయాలని కోరారు.రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆశీస్సులతో మే 3న నల్లగొండలో నామినేషన్ వేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని రామలక్ష్మిపురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు విద్యా భవిష్యత్ ప్రతిభా పురస్కారాలు ఆదివారం అందజేశారు.కమిటీ నిర్వాహకులు అన్నెం నర్సింహారెడ్డి స్రవంతి దంపతులు,అన్నెం పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ పూర్తయిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలతో సత్కరించారు. ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నతమైన చదువులు చదివి ప్రభుత్వ కొలువులలో ఐటీరంగంలో



అద్భుతమైన ఫలితాలు సాధించి జన్మనిచ్చిన గ్రామాన్ని, తల్లిదండ్రులను పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజంలో చదువుకుంటే విలువలతో బతికేందుకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బడుగుల సైదులు, గురుకుల లెక్చరర్ బుడిగ వీరబాబు,భాస్కర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ జ్యోతి, ఎస్ఆర్ఐలు బాలనాగిరెడ్డి, నర్సింహారెడ్డి, వీరనాగిరెడ్డి, గ్రామపెద్దలు లక్ష్మారెడ్డి, వెంకట్‌రెడ్డి, పాపిరెడ్డి, వెంకటనర్సయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణ కులవ్యవస్థకు నష్టం కలిగించొద్దు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో నాయీబ్రాహ్మణ వ్యవస్థన నమ్ముకుని వందలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, ఈ వ్యవస్థ మనగడకు నష్టం కలిగించే విధంగా ప్రవర్తించవద్దని



నాయీబ్రాహ్మణ సేవా సంఘం నాయకులు అన్నారు.ఆదివారం సాయంత్రం ఆ సేవా సంఘం సమా వేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ట్టణంలో ఇటీవల ఒక ధనిక కుటుంబానికి చెందిన వ్యక్తి కార్పోరేటు పద్ధతిలో సెలూన్‌షాపు ప్రారంభించి అందులో ఉత్తరప్రదేశ్,బీహార్ రాష్ట్రాలకు సంబంధించిన వారిని వర్కర్లుగా పెట్టుకొని షాపు నడిపించుకుంటూ కులవ్యవస్థకు నష్టం చేసే విధంగా ప్రవర్తిస్తున్నాడన్నారు.ఇప్పటికైనా ఆ షాప్ యజమాని ఆలోచించుకొని సంఘం కట్టుబాట్ల ప్రకారం షాపు నడిపించుకోవాలని కోరారు ఇదే విషయమై ప్రశ్నించినందుకు పోలీస్‌స్టేషన్‌లో తమపైఫిర్యాదు చేయడం అన్యాయమన్నారు.ఆయనకు మద్దతు ఇచ్చే ఒక పార్టీ నాయకులు కూడా తమకు నష్టం కలిగించే విధంగా వ్యవహరించొద్దని విజ్ఞప్తి చేశారు.

యువత క్రీడా పోటీల్లో రాణించి మంచిపేరు తేవాలి

- క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకోవాలి
- ప్రముఖ పారిశ్రామికవేత్త,సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్

నవతెలంగాణ-సూర్యాపేట

క్రీడాకారులు క్రీడాపోటీలను సద్వినియోగం చేసుకొని పుట్టిన ఊరుకు కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ప్రముఖ పారిశ్రామికవేత్త,సుధాకర్ పీవీసీ అధినేత మీలా మహదేవ్ అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్ మీట్ 2024 ను ప్రారంభించి అనంతరం విజేతలకు మెడల్స్ షీల్డ్‌లను ఆయన అందజేసి మాట్లాడారు. క్రీడలు మానసికోల్లాసానికి, శారీరక దారుఢ్యనికి ఎంతో ఉపకరిస్తాయన్నారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి నుంచి స్ఫూర్తి పొంది ముందుకు సాగాలన్నారు.అనంతరం నిర్వహించిన అండర్ 14, 16, 18, 20 సంవత్సరాల బాలబాలికలు, స్త్రీ పురుషుల రన్నింగ్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలకు చెందిన సుమారు 650 మంది క్రీడాకారులు ఈ క్రీడా పోటీల్లో పాల్గొని తమ ప్రతిభకు పదును పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు మల్లేష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఆజాం బాబా, హనుమంతరావు, కిరణ్ కుమార్, శ్రీనివాస్, యాదయ్య, మైసయ్య, సైదులు, వెంకటేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



పోటీ పరీక్షల్లో విద్యార్థులు విజయాలను సాధించడం కోసం

మోడల్ ఎంసెట్, నీట్ పరీక్షలు

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

పోటీ పరీక్షల్లో విద్యార్థులు విజయాలను సాధించడం కోసం ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షలు నిర్వహించామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు.ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక మహర్షి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షాపత్రాలను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు.ప్రముఖ విద్యావేత్త చుక్కా రామయ్య పర్యవేక్షణలో మరి కొంతమంది నిపుణుల ఆధ్వర్యంలో పరీక్షాపత్రాన్ని రూపొందించామన్నారు.ఈ మోడల్ ఎంసెట్ ,నీట్ పరీక్షలను విద్యార్థులు రాయడం వల్ల వార్షిక పరీక్షలు రాయడం సులభతరం అవుతుందన్నారు. ప్రభుత్వం నిర్వహించే ఎంసెట్, నీట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.అవకతవకలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఎస్ఎఫ్ఐ నిర్వహించిన మోడల్ ఎంసెట్,నీట్ పరీక్షలో మంచిఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి వినయ్, నాయకులు కంపసాటి విష్ణు, తాళ్లవినయ్, తస్వేర్, రాకేష్, మహర్షి డిగ్రీ కళాశాల యాజమాన్యం నగేష్, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-అర్వపల్లి



మండలంలోని అడివెంల గ్రామ కాంగ్రెస్ కార్యకర్త ఏడేళ్లి వెంకటనర్సు తండ్రి ఏడేళ్లి సాయిలు అనారోగ్యంతో మరణించగా కాంగ్రెస్ నాయకులు వీరవోలు విక్రంరెడ్డి వారి కుటుంబసభ్యులకు రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మందుల సూర్యకిరణ్,పీఏసీఎస్ మాజీ చైర్మెన్ ఇందూర్తి వెంకట్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపెల్లి మధుకర్‌రెడ్డి, మండల నాయకులు బైరబోయిన మహారాజు, గ్రామశాఖ అధ్యక్షులు పిట్టల సైదులు, తదితర నాయకులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయసమ్మేళనం

నవతెలంగాణ-చివ్వెంల

మండలపరిధిలోని చందుపట్ల జెడ్పీహెచ్‌ఎస్ 2002-03 10వ తరగతి పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు సుమారు రెండు దశాబ్దాల తర్వాత ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నాటి ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు వి. వెంకటేశ్వర్లు, సుందర్ రావు, శ్రీనివాస్, యాదయ్య, జి.వెంకటేశ్వర్లు, తబిత, పుష్ప, దేవయ్య, మాల్సూర్, సురేష్‌రెడ్డి, పూర్వ విద్యార్థులు అనంతుల మధు, సిద్దోజ్ రమేష్, వట్టికూటి సైదులు, బోడపట్ల మధు,గోపి, విజయ, భాగ్యరేఖ, సరిత, రవీందర్, యర్రఅంజి, కిషోర్, జటంగి నాగ రాజు, భీమ్లా, మురళి, జ్యోతి, ఝాన్సీ, సుందరయ్య, భాస్కర్, శోభన్, శ్రీను, హుస్సేన్, రాజా పాల్గొన్నారు.



మతోన్మాద బీజేపీని, అవినీతికర బీఆర్ఎస్‌ను ఓడించాలి

నవతెలంగాణ-పాలకీడు

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని, అవినీతికర బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అనంతప్రకాశ్ కోరారు.ఆదివారం మండల కమిటీ సమావేశం ముష్యం నర్సింహ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తూ రాజ్యాంగ .విలువలను కాలరాస్తుందని విమర్శించారు.మనువాద సిద్ధాంతంతో ప్రజల ముందుకువస్తుందన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రతిపక్ష పార్టీల నాయకులపై సీబీఐ,ఈడీ సంస్థలచే దాడులు చేయిస్తుందన్నారు.అవినీతిపరులు, కేసుల్లో ఉన్నవారు బీజేపీలోకి వెళ్తే సుద్ధపూసలవుతున్నారని విమర్శించారు. మతం, కులం పేరుతో ప్రజలను చీల్చి ఎన్నికల్లో గెలవాలనుకుంటున్నారని, వారి ఆటలు చైతన్యవంతమైన ఈ తెలంగాణలో చెల్లవని తెలిపారు. అవినీతికరమైన బీఆర్ఎస్ బీజేపీతో చీకటి ఒప్పందం చేసుకొని కేసీఆర్ తన కూతురు కవితను, కాపాడుకోవడానికి యత్నిస్తున్నారని తెలిపారు.నేడు నల్లగొండ పార్లమెంటరీ పరిధిలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం, మిర్యాలగూడలోని ఎస్వీ ఫంక్షన్‌హాల్‌లో జరగనున్నదని, సమావేశానికి పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి ,మండల కమిటీ సభ్యులు, శాఖ కార్యదర్శులు, ప్రజాసంఘాల బాధ్యులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల నాయకులు గుర్రంధనమూర్తి, మాతంగిఏసురత్నం, దిద్దకుంట్ల పురుషోత్తంరెడ్డి, నన్నెవంగా రమేష్, మల్లారెడ్డి, ఆర్లపూడి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

మతతత్వ బీజేపీని ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు పల్లె వెంకట్‌రెడ్డి

నవతెలంగాణ-మేళ్లచెర్వు

ఎంపీ ఎన్నికల్లో మతతత్వ బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోరారు. మండలకేంద్రంలో ఆదివారం సీపీఐ(ఎం), ప్రజాసంఘాల మండల జనరల్‌బాడీ సమావేశం అచ్యుతరావు అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్రమోడీ దేశంలో మతతత్వ విధానాలను అవలంబిస్తూ ప్రజలను మూఢనమ్మకాల వైపు మళ్ళిస్తున్నారని విమర్శించారు.ౖతు వ్యతిరేక నల్లచట్టాలను తీసుకువచ్చి రైతులపై మోయలేని భారాలను మోపుతూ వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ సంస్థలకు అప్పజెబుతున్నారని తెలిపారు.ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికచట్టాలను కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా తీసుకొచ్చి కార్మికులపై కార్మిక శ్రమదోపిడీకి పూనుకుంటున్నారని విమర్శించారు. దేవుళ్ళ పేరుతో మూడోసారి అధికారులకు రావడానికి ప్రజలను రాముని పేరుతో ఓట్లు వేయించుకొని గద్దెనెక్కాలని చూస్తున్న మోడీని ప్రజలు ఓడించాలని కోరారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను,సీపీఐ(ఎం) మండలకార్యదర్శి పట్టెపు సైదులు, నాయకులు గుండుసైదులు,బాణావత్ బాలాజీనాయక్, ఆదినారాయణ, అశోక్, ఎస్.ప్రకాశ్, కె.నర్సింహారావు, ఎల్ఎస్.రావు,భిక్షపతిరావు, సైదులు, ఆనంద్, గోవింద్, సాంబయ్య పాల్గొన్నారు.



3

నవతెలంగాణ

యాదాద్రి భువనగిరి

సోమవారం | ఏప్రిల్ 29, 2024 | www.navatelangana.com



కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-రామన్నపేట

భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తదని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, మాజీ సర్పంచ్ శిరీష పృథ్వీరాజ్, ఎంపీటీసీ మొహమ్మద్ రెహాన్, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జెల్ల వెంకటేశం, కొమ్ము శేఖర్, మహమ్మద్ నాసర్, సాల్వేర్ లింగం, మొహమ్మద్ అక్రం, నకిరేకల్ నియోజకవర్గ సేవాదళ్ ఇంచార్జ్ మోటి రమేష్, మీర్జా బషీర్ బేగ్, కేశవ్ దాస్ వెంకటేశం, అముదా లక్ష్మణ్, మొహమ్మద్ మహబూబ్ అలీ, కోట సుధాకర్, గురుకు శివ, మేడి శంకరయ్య, మోటే మహేష్, మొహమ్మద్ అజార్, మోటె క్రాంతి, మిర్జా అస్లాం బేగ్, గాదె సురేష్, మేడి ధృవ, మీర్జా ఖదీర్ బేగ్, ఇనాయతుల్లా బేగ్ తదితరులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో ఆర్థిక సాయం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

మండల పరిధిలోని మాసాయిపేటలో ఆదివారం మిన్నారం అంజమ్మ కుమారుని వివాహ వేడుకలో, బర్ల బిక్షపతి కూతురు వివాహ వేడుకలో మాజీ వార్డు సభ్యులు కళ్లెం విజయ జహంగీర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ కోల లింగయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్, యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యేమాల ఏలేందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు ఎండీ యాకూబ్, ప్రకాష్, ఎండి ఉస్మాన్, సుంచు వినోద్ తదితరులు పాల్గొన్నారు.




- మునుగోడులో ఖాళీ అవుతున్న కారు పార్టీ
- స్వలాభం కోసం హస్తంగూటికి చేరుతున్న గులాబీ శ్రేణులు
- పార్టీమారిన వారికి పరాభవం తప్పదంటున్న బీఆర్ఎస్

పదవుల కోసం పార్టీల మార్పు!

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పదవులు, పైరవీలు, అధికార దర్పం అనుభవించిన నేతలు కొందరు, ఆ పార్టీ నేతలతో ఇబ్బందులు ఎదుర్కొన్న వారు మరి కొందరు, తిరిగి పదవులు, పనులు ఆశిస్తున్న వారు ఇంకొందరు, కాంట్రాక్ట్ బిల్లులు రిలీజ్ చేసుకునేందుకు.. ఇలా ఎవ్వరి స్వలాభాలను వారు ఆలోచిస్తూ పార్టీలు మారుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కారణాలు ఏవైనా బీఆర్ఎస్ నేతలు అధికారం కోల్పోయి కారు పార్టీని వీడి హస్తం గూటికి చేరుతున్నారు. దీంతో మునుగోడు నియోజకవర్గంలో కారు పార్టీ ఖాళీ అవుతుందనే చర్చ జరుగుతోంది. అదే తరహాలో హస్తం పార్టీలో చేతికందనంతమంది నేతలు వచ్చి చేరుతున్నారు. పెరుగుట విరుగుట కోసమేనేమో అనే ఆరోపణలు వినిపిస్తూనే ఉన్నాయి. పదేళ్ల నుండి అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ ఆ పార్టీని నమ్ముకొని ఉన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తమ పరిస్థితి ఏంటని ఆలోచిస్తున్నారు. వలస నాయకులు వల్ల తమకు ఎలాంటి ముప్పు వాటిల్లపోతుందోననే ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ అధికారం కోల్పోవడంతో ఆ పార్టీ క్యాడర్ నిరుత్సాహంతోనే ఉంది. పదవులే పరమావధిగా భావించే బీఆర్ఎస్ ముఖ్యనేతలు కొంతమంది ఇప్పటికే పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న పరిస్థితులు కనబడుతున్నాయి. తాజాగా ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కోరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి, బండమీద మల్లేష్, బొడిగె అరుణ బాలకృష్ణ, సుల్తాన్ రాజులతో పాటు మరి కొంతమంది ముఖ్య నేతలు ఉన్నారు. అదేవిధంగా కొంతమంది అనుచరులతో కలిసి నారాయణపురం మండల శాఖ అధ్యక్షులు కత్తుల లక్ష్మయ్య మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి వల్ల పలు రకాలుగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపిస్తూ నారాయణపురం ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి ఇటీవల నిర్వహించిన శాసనసభ ఎన్నికలకు ముందే రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏప్రిల్ 21న నారాయణపురం పీఏసిఎస్ చైర్మెన్ జక్కిడి జంగారెడ్డి, చిమిర్యాల సర్పంచ్ దోనూరు జైపాల్ రెడ్డి, కంకణాలగూడెం ఎంపీటీసీ దోనూరు శ్రావణి, రాచకొండ సర్పంచ్ వగ్గు గణేష్, కడీలబ్బాయి తండా సర్పంచ్ కరెంటు శ్రీను మరి కొంతమంది వార్డు మెంబర్లు కాంగ్రెస్‌లో చేరారు. ఏప్రిల్ 24 న జెడ్పిటిసి సభ్యులు వీరమల్ల భానుమతి బీఆర్ఎస్ జిల్లా నాయకులు వీరమల్ల వెంకటేశం గౌడ్‌లు కాంగ్రెస్‌లో చేరారు. అదే రోజు చౌటుప్పల్ మండలం అల్లాపురం గ్రామ సర్పంచ్ కొలను శ్రీనివాస్ రెడ్డి మరి కొంతమంది కార్యకర్తలు నాయకులతో కలిసి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. అలాగే టీడీపీకి చెందిన చౌటుప్ప మాజీ వైస ఎంపీపీ, మాజీ సర్పంచ్ బొంగు జంగయ్య గౌడ్, పట్టణ కమిటీ అధ్యక్షుడు ఎండి.హన్ను బాయ్ రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఏప్రిల్ 20న మునుగోడు మండలం టిఆర్ఎస్వి నియోజకవర్గ నాయకులు, మాజీ వార్డు మెంబర్ బోయ సతీష్, 21న కొంతమంది కార్య కర్తలతో కలిసి మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామి, సీనియర్ నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఏప్రిల్ 27న మర్రిగూడెం జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ దళిత బంధువు జిల్లా డైరెక్టర్ లఫంగి



నరసింహ, అంతంపేట ఎంపీటీసీ బంతిలాల్, మండల మైనార్టీల అధ్యక్షులు అబ్దుల్ రజాక్‌లు కారు కాంగ్రెస్ కండకప్పుకున్నారు.

మూకుమ్మడి రాజనామాలతో ముందే షాక్ ఇచ్చిన నేతలు

2023లో మునుగోడులో జరిగిన ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి బీఫామ్ ఇవ్వొద్దని నిరసిస్తూ అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. అధిష్టానం వీరి ఆరోపణలు పట్టించుకోకపోవడంతో బీఆర్ఎస్ నేతలైన చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్ రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర రెడ్డి, మునుగోడు జెడ్పిటిసి నారాబోయిన స్వరూప రవి, నారాయణపురం ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, నాంపల్లి వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్, మునుగోడు వైస్ ఎంపీపీ అనంత వీణ లింగస్వామి గౌడ్‌లతోపాటు మరి కొంతమంది మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మునుగోడులో నిర్వహించిన అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు హాజరవ్వకుండా నిరసన తెలిపారు. 2023 నవంబర్ 5న మూకుమ్మడి రాజీనామాలు చేశారు.

బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన తాజా మాజీ సర్పంచులు, ఎంపీపీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు తిరిగి పదవుల ఆశ చూపుతూ హస్తం గూటికి చేర్చుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్‌లో రాష్ట్రస్థాయిలోనే మంత్రుల స్థాయి నాయకులు వలసలకు పాల్పడుతుండడంతో అందులో తామెంత అనుకుంటున్న గ్రామ, మండల స్థాయి నాయకులు వలసలకు సిద్ధమవుతున్నట్టు తెలిసింది. పార్టీ ఫిరాయింపులను నివారించకపోతే పార్టీ ఖాళీ అవ్వడం ఖాయం అని భావించిన బీఆర్ఎస్ ముఖ్య నాయకులు రంగంలోకి దిగిన అదే పరిస్థితి కనబడటం లేదు. బీఆర్ఎస్‌లోనే ఉంటే తమ రాజకీయ భవిష్యత్తు ఏంటి? అని ఎవరికి వారే ప్రశ్నించుకుంటున్న పరిస్థితి కనబడుతోంది. ఆలస్యం చేస్తే తాము ఆశిస్తున్న పదవుల స్థానంలో మరెవరు వచ్చి ఆక్రమిస్తారోననే పద్ధతుల్లో వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది.

అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు

10 ఏండ్ల తర్వాత కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో సంతోషిస్తూ ఇప్పటికే ఎంపీపీ, జెడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ పదవులను ఆశిస్తూ పార్టీ కోసం పనిచేస్తున్న తమ పరిస్థితి ఏంటని కాంగ్రెస్ కిందిస్థాయి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలో లేకున్నా పార్టీ కోసం పనిచేస్తున్న తమకు వలస నాయకులతో పదవీ గండం ఏర్పడనుందా అని భావిస్తున్నారు. మొదట్లోనే బీఆర్ఎస్ నాయకుల వలసలను అడ్డుకునేందుకు పలు రకాలుగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్టు సమాచారం.అయినా టిఆర్ఎస్ ను ఖాళీ చేస్తూ కాంగ్రెస్ ను పెంచుకునే లక్ష్యంలో భాగంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ముందుకు వెళ్తున్నట్టు తెలుస్తుంది.

పార్టీ మారిన నేతలకు పరాభవం తప్పదంటున్న బీఆర్ఎస్

పదవులు ఆశించి పార్టీ మారుతున్న బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్లో పరాభవం తప్పదని బీఆర్ఎస్ ముఖ్య నాయకులు అంటున్నారు. గత పదేళ్లుగా అధికారం లేక దాహంతో అల్లాడుతున్న ఆ పార్టీ నాయకులకు కాకుండా వలస నాయకులకు పదవులు ఇస్తే కాంగ్రెస్ నాయకులు వలస నాయకులు ఓడించే పరిస్థితి తప్పదనే చర్చ జరుగుతోంది. కాంగ్రెస్ మాత్రం ఎంతమందికి పదవులు కట్టబెడతారో తాము చూడకపోతామా అంటూ బీఆర్ఎస్ నాయకులు అవకాశం కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి కనబడుతోంది. పదవులు రాకపోతే వలస నాయకుల పరిస్థితి రెండింటిలో చెడ్డ రేవడి మాదిరి అవుతుందని చర్చించుకొంటున్నారు. బీఆర్ఎస్‌లోకి తిరిగివారే వస్తారనే ధీమాతో ఆ పార్టీ నాయకులు ఉన్నట్టు తెలుస్తోంది.

కాంగ్రెస్‌కు ఎమ్మార్పీఎస్ మద్దతు

నవతెలంగాణ-భువనగిరి



ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో 17 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించాల్సిన బాధ్యత ఎమ్మార్పీఎస్ తీసుకుంటుందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ తెలిపారు. ఆదివారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి మేడి పాపయ్య విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మాదిగ జాతికి వారి సంక్షేమం, వారి అభివృద్ధి, రాజకీయ అవకాశాల కోసం తాను వారి పక్షాన ముందుండి పనిచేస్తానన్నారు. మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో మాదిగలను అణచివేసిందన్నారు. మాదిగలకు ఇచ్చిన ఏఒక్క హామీ అమలు చేయలేదన్నారు. ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా అధ్యక్షులు కూరెళ్ళ రమేష్, జనగామ జిల్లా ఇన్చార్జ్ కన్నారం పరశురాం, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంఘపాక ఏసోబు, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ నల్ల నర్సింగరావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నాగరాజు. ఆలేరు నియోజకవర్గం బూసి మహేష్ బొట్ల శ్రీను, సంగి స్వామి, భైరపాక సురేష్ గంగారం రమేష్, ఇటుకల శ్రీనివాస్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-భువనగిరి

జిల్లాలోని బొల్లెపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రములో వచ్చిన ధాన్యము రకము సమస్య పరిష్కారం కోసం జిల్లా అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ ప్రొక్యూర్మెంట్ కమిటీలో ఉన్న అధికారులను ఆదేశించారు. జిల్లా పౌరసరఫరాల అధికారి శ్రీనివాస్ రెడ్డి, ఐకెపి డిపిఎం సునీల్ రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారులు ఆదివారం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతుల సమస్యలను గురించి అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రం నుండి ఇప్పటికి రవాణా చేయబడిన రెండు లారీల సాధారణ రకము ధాన్యము గ్రేడ్ -ఎ రకము గా నిర్ధారింపబడి ఆ తరువాత పంపిన ధాన్యం కామన్ వెరైటీ గ నిర్ధారణ చేయుట వలన రైతులు అయోమయ పరిస్థితుల్లో పడినరాని విచారణలో తెలిసింది. కానీ వ్యవసాయ విస్తరణ అధికారుల నిర్ధారణ మేరకు ఈ గ్రామ పరిధిలో ఉన్న ధాన్యం సాధరణ రకం మాత్రమే అని తెలిపారు. ఇట్టి ధాన్యం శాంపిల్స్ కూడా సాంకేతిక సిబ్బంది పరిశీలించి గ్రేడ్-బి గా నిర్ధారించారు. ఇకపై రైతులు ఈ సందిగ్ధం వదిలి కొనుగోళ్ల వేగవంతం కావడానికి సహకరించాలని కోరారు. ఈ విషయం లో కేంద్రం నిర్వహకులకు మరియు వ్యవసాయ విస్తరణ అధికారికి తగు సూచనలు చేశారు.

నమ్మకంతో వ్యాపారాన్ని విస్తృత పరుచుకోవాలి

- ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహా

నవతెలంగాణ-రామన్నపేట



వ్యాపారం నీతి, నిజాయితీ నమ్మకంతో కూడుకున్నదని, ఖాతా దారుల నమ్మకాన్ని పెంచుకుంటూ వ్యాపారాన్ని విస్తృత పరుచుకోవాలని స్థానిక ఎంపీపీ పూస బాలమణి బాలనరసింహ సూచించారు. ఆదివారం మండలంలోని తుమ్మలగూడెం గ్రామంలో బస్ స్టాప్ వద్ద కంతమేశ్వరి రమేష్, కప్పల రాజు నూతనంగా ఏర్పాటు చేసిన షాపింగ్ కాంప్లెక్స్ ను రామన్నపేట్ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగు ఆంజనేయులు, మాజి సర్పంచ్ కాటేపల్లి సిద్దమ్మ యాదయ్య, మాజీ ఉప సర్పంచ్ గర్దాసు సురేష్, మీర్ ఖాజా అలీ, పెద్దగోని వెంకటేష్, మందడి గోపాల్ రెడ్డి, మల్లం మల్లయ్య, తౌటం శంకరయ్య, జానా చారి, రవ్వ వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల మనిషి జహంగీర్‌ని గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు



నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రజల మనిషి ఎండీ జహంగీర్‌ని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నరసింహులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల పరిధిలోని కాచారంలో సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ప్రజల పక్షాన పోరాడే సీపీఐ(ఎం) భువనగిరి అభ్యర్థి ఎండి జహంగీర్‌ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. మతోన్మాద బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలన్నారు. పదేండ్ల బీజేపీ పాలనాకాలంలో కార్మికులకు, కష్టజీవులకు, కర్షకులకు, నిరుద్యోగులకు ఏమి చేయలేదని హామీలు ఇచ్చి మాట తప్పి మళ్లీ మతం పేరుతో కులాల పేరుతో విభజన చేస్తూ దేశాన్ని కార్పొరేట్ శక్తులకు దోచి పెట్టారన్నారు. ప్రజల గొంతుక పార్లమెంట్లో వినిపించాలంటే ప్రజా సమస్యలను పరిష్కారం కావాలంటే ప్రాజెక్టుల కోసం రైతుకు గిట్టుబాటు ధర కోసం కార్మికుల వేతనాల కోసం పోరాటం చేసే ఎండి జహంగీర్ ని గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, నాయకులు వంటేరు పెంటారెడ్డి, నేలపట్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మంతపూరి గ్రామంతో పాటు పలు చోట్ల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు మాట్లాడుతూ.. ప్రజలు, కార్మికుల కోసం పని చేసే కమ్యూనిస్టు పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థి జహంగీర్‌ని గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. నిరంతరం ప్రజల కోసం పనిచేసే కమ్యూనిస్టు అభ్యర్థిని కాదని, డబ్బులు ఉన్న వాళ్ళకి ఓటు వేయవద్దని కోరారు. నిరంతరం ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించే ఎండి జహంగీర్‌ను గెలిపించి ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే తత్వాన్ని కాపాడుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో పి రాములు, మల్లేష్, అశోకు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎన్నికలఅధికారులు

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని బోగారం గ్రామంలో 18, 19 రెండు పోలింగ్ కేంద్రాలను, మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని 34,35,36 పోలింగ్ కేంద్రాలను ఎలక్షన్స్ జనరల్ అబ్జర్వర్ రాబర్ట్ సింగ్ క్షత్రియ పరిశీలించారు. ఏ చిన్న పొరపాట్లు లేకుండా కావలసిన అన్ని ఏర్పాట్లను చేయాలన్నారు. ఇప్పుడున్న ఏర్పాట్లన్నీ బాగానే ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేసినట్లు స్థానిక తహసిల్దార్ లాల్ బహదూర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సిబ్బంది తదితరులు ఉన్నారు.



సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి జహంగీర్ పర్యటన వివరాలిలా..

నేడు సంస్థాన్‌నారాయణపురం మండలంలో ఉదయం 6:30 గంటలకు పుట్టపాక, 7:00 గంటలకు మల్లారెడ్డి, 7:30 గంటలకు సర్వైల్, 08:00 గంటలకు అల్లందేవి చెర్వు, 08:30 గంటలకు కోతులారం, 09:00 గంటలకు చిమిర్యాల, 10:00 గంటలకు కంకణాల గూడెం, 11:00 గంటలకు నారాయణపురంలో పర్యటిస్తారు.

మధ్యాహ్నం 3:00 గంటలకు మహ్మదాబాద్, 5:30 గంటలకు గుడి మల్కాపురంలో పర్యటించనున్నారు.

రూట్ ఇన్‌చార్జిగా కల్లూరి మల్లేశం
ఫోన్ నెం: 9912438221



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-రామన్నపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకున్న 2001 నుండి 2003 సైన్స్ గ్రూప్ విద్యార్థులు ఆదివారం స్థానిక జేపీ గార్డెన్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికి ఒకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మోహన్ రెడ్డి, కెమిస్ట్రీ అధ్యాపకులు ఏడుకొండలు, ఇంగ్లీష్ రజనీష్, జువాలజీ అధ్యాపకులు యాదయ్య లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మేడేను జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్




నవతెలంగాణ-భువనగిరి

ప్రపంచ కార్మిక దినోత్సవమైన మేడేను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి ఎర్ర జెండాలు ఎగురవేసి కార్మికుల ఐక్యతను చాటాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు విజ్ఞప్తి చేశారు. ఆదివారం సీపీఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం గోరేటి రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపెడుతున్నదని ఆరోపించారు. గడిచిన 10 ఏండ్ల కాలంలో కార్మికులకు కర్షకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, నాయకులు గనబోయిన వెంకటేష్, గోపగాని రాజు, సోమన సబిత, సామల శోభన్ బాబు, దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్, పల్లె శ్రీనివాస్ ముదిగొండ బసవయ్య, పాపగల్ల శంకరయ్య, చింతల మల్లేష్, నర్సింహా, రాజు పాల్గొన్నారు.

'చామల గెలుపునకు కార్యకర్తలు కష్టపడాలి'

నవతెలంగాణ-ఆలేరుటౌన్



భువనగిరి పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని కొల్లూరు గ్రామంలో ఆయన ఆదివారం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం శ్రీపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య, జిల్లా కిసాన్ సేల్ కార్యదర్శి గాజుల దశరథ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అంబాల చంద్రయ్య, ఆలేరు యూత్ కాంగ్రెస్ నాయకులు బొంతపల్లి మధు కుమర్, కోటగిరి చందు గౌడ్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని వ్యతిరేకించే పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించి, నిర్వీర్యం చేసే పార్టీలను ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. ఆదివారం సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలిపించాలని కోరుతూ పట్టణ కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీఎస్టీ పేరా ప్రజలపై అధిక పన్నులు మోపిందని, ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచిందని పెట్టుబడిదారులకు దేశ సంపద దోచిపెట్టిన మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలనిన్నారు. దేశంలో సమతుల్యత లేని అభివృద్ధిని మోడీ చేస్తున్నారని దక్షిణ భారతదేశంలో నిధుల కేటాయింపులు, నీటి కేటాయింపులు, ప్రాజెక్టుల నిర్మాణం, రైలు మార్గాల నిర్మాణం లేదని తెలిపారు. తీవ్రమైన నిర్లక్ష్యం వివక్షత చూపుతున్నారని తెలిపారు. రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన కొనసాగించారనిన్నారు. ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి పేద ప్రజల పక్షాన నికరంగా పోరాడే నాయకుడు ఎండి జహంగీర్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుమ్మడి రాజు నరేష్, సిపిఎం పట్టణ నాయకులు బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య వనం రాజు, భాగ్య, చింతల శివ, సాయి శేషగిరిరావు, కొత్త లక్ష్మయ్య పాల్గొన్నారు.



పార్టీ ఫిరాయింపుదారులను పార్టీలోకి చేర్చుకోవద్దు

- మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-భువనగిరి అర్బన్

అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఫిరాయింపులకు పాల్పడి కాంగ్రెస్ పార్టీ ఓటమి లక్ష్యంగా పనిచేసిన భువనగిరి మండల నాయకులు గోదా శ్రీనివాస్, గోదా రాహుల్ చిన్నం శ్రీనును పార్టీలో చేర్చుకోవద్దని భువనగిరి మున్సిపల్ చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఎస్ఎల్ఎన్ఎస్ ఫంక్షన్ హాల్‌లో భువనగిరి పట్టణ, మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు నెలలు క్రితం పార్టీ వీడి కాంగ్రెస్ పార్టీ ఓటమి లక్ష్యంగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే పార్టీలోకి రావడానికి ఖండిస్తున్నామన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు వేరే పార్టీలోకి వెళ్లి ప్రభుత్వం రాగానే పార్టీలోకి ఏ ముఖం పెట్టుకొని వస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ నిర్మాణ గైడెన్స్ ప్రకారం పార్టీలోకి తీసుకోవాలంటే కొన్ని నిర్ణయాలు చేసిందని వారు అన్నారు. స్థానిక ఎమ్మెల్యేకు తెలవకుండా గ్రామ కమిటీలకు తెలియకుండా వారి ఇష్ట రాజ్యాంగ కాంగ్రెస్ పార్టీలో చేరామని ప్రకటనలు చేస్తున్నారనిన్నారు. పార్టీకి నష్టం చేసే వారిని అధిష్టానం వారిని ఉపేక్షించదని తెలిపారు. పార్టీ కోసం కష్టపడే వారిని గుర్తించి వారికే పదవులు ఇస్తుందనిన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్, మండల అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేష్, కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు అవేజ్ చిస్తి, బీసుకుంట్ల సత్యనారాయణ, పిట్టల బాలరాజు, నక్కల ఆదినారాయణ, వడిచర్ల కృష్ణ, గుర్రాల శీను , యాదగిరి, ఎడ్ల శ్రీనివాస్, కొండమడుగు అశోక్ ఏడు మేకల మహేష్, కాంగ్రెస్ మండల, పట్టణ నాయకులు పాల్గొన్నారు.

సమసమాజాన్ని స్థాపిస్తాం

- బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్లలక్ష్మణ్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



దేశంలో నేటికీ మనుషులంతా సమానం అని కలిసి మెలిసి బతికే పరిస్థితులు కల్పించడం లేదని, ఈ అసమానతలను తొలగించి సమసమాజాన్ని స్థాపిస్తామని ప్రజాశక్తి కన్వీనర్ నల్ల లక్ష్మణ్ అన్నారు. ఆదివారం ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. నేటికీ కొనసాగుతున్న సాంఘిక దురాచారం కుల వ్యవస్థ అని, విద్య విజ్ఞానానికి దూరంగా ఉంచి వెట్టి చాకిరి చేయించుకుని దౌర్జన్యంగా బెదిరించి ఊడిగం చేయించుకున్న పనులే మన కులవృత్తులుగా మార్చారన్నారు. కుల వివక్షతను అంతమవ్వాలంటే పూలే, అంబేద్కర్ మహనీయుల సిద్ధాంతమే సరైన మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులదాసు సురేష్ నేత. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,చింతకింది రమేష్, కోయడ నరసింహ, చేరాల లింగయ్య, భారత భూషణ్, దబ్బికారి ప్రేమ్, కొయ్యడ నరసింహ, చేరాల లింగయ్య చింతల ప్రకాష్ కుక్క బాల నరసింహ కుక్క శివ మూటపురం రవి. కుక్క స్వామి కరగల కుమారు నల్ల నాగేష్ సీత సత్యనారాయణ గుడిగంటి మల్లేష్ పోవనం శీను. కప్పెర బిక్షపతి కొండమడుగు ఎల్ల స్వామి,పెద్దల నరసింహ బండిరాల సుశీల, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విధానాలను పార్లమెంటు ఎన్నికల్లో ఎండగట్టాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నరేంద్ర మోడీ బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను రానున్న పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు ఎండగట్టాలని తమ అమూల్యమైన ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల ఆస్తులైన రైల్వేలను ప్రైవేటు పరం చేస్తూ , భారతీయ రైల్వే లను కార్పొరేట్ కంపెనీల కట్టబట్టేందుకు బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ప్రజలు వ్యతిరేకించాలన్నారు . ప్రయాణికుల రైలు, గూడ్స్ రైలు ద్వారా ఏడాదికి రెండున్నర లక్షల కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నప్పటికీ, ప్రైవేట్ పరం చేయ చూస్తున్నారని చెప్పారు. దేశ పటిష్ఠత కోసం రైల్వే లైన్ ప్రైవేట్ ప్రైవేటీకరణను ప్రతిఘటిద్దామని, కాపాడుకుందాం అని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు సిపిఐఎం అభ్యర్థి ఎండి జాంగిర్ని అమూల్యమైన ఓటు వేసి గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ప్రజలను కోరారు.

విస్తృతంగా వాహన తనిఖీలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని ఆలేరు నియోజక వర్గం కేంద్రం లో ఎన్నికల ప్రత్యేక అధికారులు ఫ్లేయింగ్ స్కడ్ బృందం ఆదివారం వాహనాలను విస్తృతంగా తనిఖీలు చేశారు. ఆలేరు నుండి కొలనుపాక వైపు వెళ్తున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య వాహనం , వాహనల తనిఖీల్లో భాగంగా సోదా చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ప్రత్యేక అధికారులు వెంకటేశ్వరరావు, దుర్గ భవాని తో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుక జహంగీర్‌ను పార్లమెంట్‌కు పంపుదాం



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్

ప్రశ్నించే గొంతుక, సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను పార్లమెంట్‌కు పంపుదామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండల పరిధిలోని ఎడవెల్లిలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి గాజుల జానయ్య అధ్యక్షతన నిర్వహించిన గ్రామ శాఖ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు.పార్లమెంట్‌లో,కార్మిక, కర్షక, విద్యార్థిని, ఉద్యోగుల సమస్యలపై పోరాడేందుకు సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.కమ్యూనిస్టుల కంచుకోట అయిన భువనగిరి నియోజకవర్గంలో నాటి తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీ సాధించాలని కోరారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు దండ వెంకటరెడ్డి గ్రామ శాఖ నాయకులు ఎల్లయ్య, భద్రయ్య, లింగయ్య లక్ష్మమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికల లొల్లి

- అడ్డుకుంటున్న కార్యకర్తలు



నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ పార్టీలో స్థానిక కమిటీల అనుమతి లేకుండా చేర్చుకోవద్దని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం లోని పలు గ్రామాలలో కార్యకర్తలు అడ్డుకుంటున్నారు. రాస్తారోకోలు ప్రెస్మీట్లో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. గ్రామ కమిటీ స్థానిక ఎమ్మెల్యే అనుమతితోటే చేర్చుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. 2019లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘంగా పనిచేసిన వారు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీలో న్యాయం ఉండదని ఆయా సభలలో తీవ్ర విమర్శలు చేశారు. ప్రస్తుతం అలాంటి వారే తిరిగి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్లో చేరడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. దీనిని పసిగట్టిన ప్రస్తుత కాంగ్రెస్ కార్యకర్తలు స్థానిక నాయకులను కాదని చేర్చుకుంటే కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం జరుగుతుందని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ బలంగా లేని ప్రాంతాలలో నూతన వ్యక్తులను కాంగ్రెస్లో చేర్చుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన వెళ్లిన వారికి అవకాశం ఇవ్వొద్దని బహిరంగ ప్రకటనలు చేస్తున్నారు.

బొల్లెపల్లి నుండి మొదలైన లొల్లి

బొల్లెపల్లి గ్రామానికి చెందిన నాయకులు గోదా శ్రీనివాస్, గోదా రాహుల్ ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరడానికి ప్రయత్నాలు చేసి స్థానికంగా నాయకులు అనుమతి ఇవ్వకపోవడంతో నేరుగా గాంధీభవన్‌కి వెళ్లి కాంగ్రెస్ కండువాలు కప్పుకున్నారు. ఇది తెలుసుకున్న స్థానికులు భువనగిరిలో రాస్తారోకో చేసి తమ పార్టీ కోసం కష్టపడుతుంటే ఎన్నికల సమయంలో అవకాశవాద రాజకీయాలు చేస్తూ పార్టీకి నష్టంచేకూర్చే వారికి తిరిగి చేర్చుకోవద్దని కోరుతున్నారు. భువనగిరి మండలం చందుపట్ల గ్రామానికి చెందిన చిన్నం శ్రీనివాస్ ఇదే తరహాలో అడ్డుకుంటున్నారు. వీరంతా ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీలో ఉన్న చింతల వెంకటేశ్వర్ రెడ్డికి అత్యంత సన్నిహితులని పేర్కొంటున్నారు. ముందు తన అనుచరులను పంపించి తర్వాత అతను వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని పలు ఆరోపణలు వస్తున్నాయి. చింతల కాంగ్రెస్ పార్టీకి వస్తే అతని అజమాయిషి పెరుగుతుందని భావిస్తున్నారు. ఇప్పటికే పోచంపల్లి మండలం పిలాయిపల్లికి చెందిన అందెల లింగం యాదవ్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. వీరి రాకను ఆ గ్రామస్తులు నియోజకవర్గ నాయకులు అభ్యంతరం వ్యక్తపరుస్తున్నారు. పార్టీలో పలు పదవులు పొందడంతో పాటు అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి అవకాశం కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. ఆయన గెలుపు కోసం రాత్రింబగలు కష్టపడ్డ కొద్దిపాటి మెజార్టీతో ఓడిపోయిందన్నారు. వీరు తర్వాత కాంగ్రెస్ పార్టీలో ఉంటూ టీఆర్ఎస్ కు గెలిపించడానికి కృషి చేశారని ఆరోపించారు. ఈ విషయాన్ని పసిగట్టి కార్యకర్తలు అడ్డుకోవడంతో వారు బీఆర్ఎస్లోకి పలయానం అయ్యారని విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. వీరి వల్ల కాంగ్రెస్ పార్టీకి లాభం కన్నా నష్టమే ఎక్కువ జరిగిందని వీరి యొక్క వ్యక్తిగత ప్రయోజనాల కోసం కార్యకర్తలు తమ ప్రాణాలను పణంగా పెట్టారని తెలిపారు. భువనగిరి నియోజకవర్గం లోని పోచంపల్లి బీబీనగర్ వలిగొండ భువనగిరి మండలాల్లో కాంగ్రెస్ పార్టీకి తిరిగి రావడానికి పాత కాంగ్రెస్ నాయకులు క్యూ కడుతున్నారు. మీరు పదవుల కోసమే వస్తున్నారని అహర్నిశలు కష్టపడి పని చేసిన కార్యకర్తలకు పదవులు దక్కకుండా చేస్తారని గ్రామ కమిటీలు భయపడుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి వీరిని తీసుకోవడానికి అష్టంగానే ఉన్నట్టు తెలిసింది.

ఎన్నికలవేళ ఇబ్బందులు

ఎన్నికలవేళ ఇతర పార్టీల నుండి లేక గతంలో కాంగ్రెస్లో పనిచేసి వెళ్లిపోయిన వారిని తీసుకోకపోతే ఇబ్బందులు ఎదురవుతాయని కాంగ్రెస్ లోని కొందరు వర్గీయులు పేర్కొంటున్నారు. వీరికి ఎలాంటి పార్టీ ప్రజా ప్రతినిధులు పోటీకి అవకాశం ఇవ్వకుండా పాతవారికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. తధానంతరము వీరి పని విధానాన్ని బట్టి అవకాశాలు ఉండే విధంగా కృషి చేయాలని కోరుకుంటున్నారు. ప్రస్తుత ఎన్నిక సమయంలో గర్వం అంటే కప్ప తోటి విడవమంటే పాము తోటి భయం అనేది సొంతంగా పార్టీలో చేరుతానంటే వద్దన్నలేని పరిస్థితి. కాంగ్రెస్ అధిష్టానం ఈ విషయంపై ఏ నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాల్సిందే.

పార్లమెంట్ భవిష్యత్ మహిళ లోకానిదే..!

- వారే అభ్యర్థులకు నిర్ణయాత్మక శక్తి
- ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నాల్లో నాయకులు
- నల్లగొండ పార్లమెంట్‌లో మహిళా జనాభానే అధికం



నవతెలంగాణ-నల్లగొండటౌన్

నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో మహిళలే నిర్ణయాత్మక శక్తిగా ఉన్నారు.నల్లగొండ స్థానంలో మొత్తం ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. వీటిలో మహిళల జనాభానే అధికంగా ఉంది. పురుషుల కంటే మహిళా ఓటర్లే ఎక్కువగా ఉండడంతో వారి ఓట్లే గెలుపోటములను నిర్ణయించనున్నాయి.త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే శక్తి మహిళాలోకానికే ఉంది. నల్లగొండ పార్లమెంట్‌స్థానం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్‌లలో ఉన్న ఓటర్లలో మహిళాఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది.పురుషుల కంటే మహిళా ఓట్లు అధికంగా ఉండడంతో అభ్యర్థుల విజయావకాశాలను ప్రభావితం చేయడంలో మహిళఓటర్లే కీలకమని వెల్లడవుతుంది. ఇటీవల ఆయా నియోజకవర్గాలలో జారీ అయిన ఓటర్ల జాబితాలను పరిశీలిస్తే అన్ని శాసనసభ నియోజకవర్గాలలో మహిళా ఓటర్లు ఎక్కువగా ఉన్నట్లు స్పష్టమవుతోంది.నల్లగొండ లోకసభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను మొత్తం 17 లక్షల 66వేల 383 మంది ఓటర్లుండగా వీరిలో పురుషులు 841893, మహిళలు 876996 ఓటర్లు ఉండటం గమనార్హం.పురుషులతో పోలిస్తే మహిళ ఓటర్లు 35వేలు అధికంగా ఉండడం విశేషంగా చెప్పవచ్చు. ఓటర్ల జాబితా సవరణలోనూ మహిళ యువ ఓటర్లు అధిక సంఖ్యలో తమ పేర్లు నమోదు చేసుకోవడంతో మహిళల ఆధిపత్యం అన్నింటా కనిపిస్తుంది.

నల్లగొండ అసెంబ్లీ నియోజక వర్గంలో మొత్తం 2,48,188 మంది ఓటర్లు నమోదు కాగా వీరిలో మహిళలు 1,27. 406మంది పురుషులు 1,20,726మంది ఉన్నారు. సూర్యాపేట మొత్తం 2 43,136 మంది ఓటర్లు నమోదు కాగా వీరిలో 1,24,600 మంది మహిళలు 1,18,523 మంది పురుషులు ఉన్నారు. కోదాడ నియోజక వర్గంలో మొత్తం 2,44,559 మంది ఓటర్లకు గాను 1,25,652 మంది మహిళలు 1,18,890 మంది పురుషులు ఉన్నారు. హుజూర్నగర్ లో మొత్తం 2,50,375 మంది ఓటర్లకు గాను, 1,28,898మహిళలు 1,21,460 పురుషులు, మిర్యాలగూడ నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 235,402 120,046 మహిళలు 1,15,330పురుషులు ఉన్నారు.నాగార్జునసాగర్ నియోజక వర్గంలో మొత్తం 2,35,793 ఓటర్లకు గాను 1,20,244 మహిళలు, 1,15,528పురుషులు ఉన్నారు. దేవరకొండ నియోజక వర్గంలో 2,61,604మంది మొత్తంఓటర్లకు గాను 1,30,150 మంది మహిళలు, 1,31 436మంది మహిళలు ఉన్నారు.అయితే లోకసభ ఎన్నికల కోసం తుది ఓటర్ల జాబితా ప్రకటించినప్పటికి ఏప్రిల్ 15వరకు ఓటుహక్కు నమోదు చేసుకునేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించిది. 18 ఏండ్లు నిండిన అర్హులైన వారందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అధికారులు పేర్కొంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో పురుషుల కంటే మహిళా ఓటర్ల సంఖ్యనే ఎక్కువగా ఉండడంతో అభ్యర్థులు మహిళా ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఎహిళా ఓటర్ల తీర్పు ఎలా ఉంటుందో వేచి చూడాల్సి ఉంది.

వికలాంగులకు, వృద్ధులకు హోరీమ్‌బ్యాలెట్

85 ఏండ్లు పైబడిన వృద్దులు,వికలాంగులకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఓం పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించింది.ఈ ఓటర్లలో పోస్టల్ బ్యాలెట్ కావాలనుకునేవారు పారం -12డి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ దరఖాస్తు గ్రామాలు పట్టణాలలో బూతు లెవల్ అధికారుల వద్ద తహసీల్దార్ కార్యాలయంలో కూడా అందుబాటులో ఉంటాయి.గత అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏండ్లు ఉన్న వృద్దులకి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉండగా దీన్ని ఎన్నికల సంఘం 85 ఏండ్లకు పెంచింది.పార్లమెంట్ నియోజకవర్గంలో 9487 మంది వృద్దులు ఉన్నారు.వికలాంగులు 33839 మంది ఉన్నారు. మొత్తం 43426 మంది హోరీమ్ పోస్టల్ బ్యాలెట్ అవకాశాన్ని ఉపయోగించుకోవచ్చు.



అండగా ఉంటా.. మనోనిబ్బరం కోల్పోవద్దు

- మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-రామన్నపేట

అధికారం, పదవులతో సంబంధం లేకుండా కష్టపడే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, మనోని బ్బరం కోల్పోకుండా ఉండాలని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం రామన్నపేట మండల బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, ఎండి ఆమేర్, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, నాయకులు బందెల రాములు, సాల్వేరు అశోక్, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, బత్తుల వెంకన్న, పున్న వెంకటేశం, ఎస్.కె చాంద్, కోళ్ల స్వామి, రేఖ యాదయ్య, బందెల యాదయ్య, సల్ల సత్య ప్రకాష్, గాలి ముకుందం, మెట్టు శ్రీనివాసరెడ్డి, బొడ్డు అల్లయ్య, లవణం రాము, బాలగోని శివ, గౌస్, మారోజు అనంత చారి, కూనూరు శ్రీనివాస్, బండ శ్రీనివాస్ రెడ్డి, పైళ్ల ప్రతాపరెడ్డి, బుర్ర శ్రీశైలం, ఆవుల నరేందర్, మోటి రవీందర్, ఆవుల శ్రీధర్, మోటి నరేష్, జాల అమరేందర్ రెడ్డి, కూనూరు అంజనేయులు, కల్లూరి నరేష, సామ సుధాకర్ రెడ్డి, మేడి రాజు, ఎండి రహిమాన్, ఎండి ఆరిఫ్ తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం)తోనే ప్రజా సమస్యల పరిష్కారం

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ.పాషా

నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్‌డి.జహంగీర్‌ను గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తే ప్రజా సమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని భవన నిర్మాణ కార్మికసంఘం కార్మికులకు జహంగీర్‌ను గెలిపించాలని కరపత్రాలు పంపిణీచేసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా



పాషా మాట్లాడుతూ వేసవి కాలంలో భవన నిర్మాణ కార్మికులకు పనులు దొరకక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మోడి పదేళ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి పేదలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి పాలన సాగిస్తుందని విమర్శించారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి జహంగీర్‌ను గెలిపించాలని భవన నిర్మాణ కార్మికులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుణమోని రాములు, బత్తుల దాసు, ఆదిమూలం నందీశ్వర్, కలకుంట్ల శివకుమార్, పస్తం ఎల్లప్ప, ఊదరి గాలయ్య, కడుపు యాదయ్య, మహమూద్, గజ్జెల రాజు, బత్తుల నర్సింహా, రాజు, రమేశ్ పాల్గొన్నారు.



అవకాశవాద పార్టీలను ఓడించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించి పోరాటాలలో ముందుండి పనిచేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి యండి. జహంగీర్‌ను గెలిపించి, అవకాశవాద కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ పిలుపునిచ్చారు. భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆదివారం గ్రామ జనరల్‌బాడీ సమావేశం ఏదునూరి మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాల మోడీ బీజేపీ పాలనలో దేశం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని అన్నారు. ఇప్పటికే కీలక రంగాలైన రైల్వే, ఎల్ఐసి, పోస్టల్, టెలికాం సంస్థలలో ప్రైవేటు పెట్టుబడులకు ఆహ్వానించి మొత్తం ప్రైవేట్ పరం చేయాలని బిజెపి ఆలోచన చేస్తుందని విమర్శించారు. మరోపక్క విపరీతమైన ధరలు పెంచి సామాన్య మానవులు నిత్యావసర వస్తువులను కొనితిని పరిస్థితుల్లో లేకుండా పోయిందని అన్నారు. విద్య వైద్యం ఉపాధి సంక్షేమం లాంటి విషయాలలో బిజెపి 10 సంవత్సరాల పాలనలో ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు. బీజేపీ మరో మారు గెలిస్తే ఈ దేశంలో కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు బతికే పరిస్థితి ఉండదని, రాజ్యాంగం, పౌర హక్కులు, ప్రజాస్వామ్యం హరించబడతాయని అన్నారు ఇప్పటికైనా ప్రజలందరూ ఆలోచన చేసి బిజెపిని చిత్తుచిత్తుగా ఓడించి సిపిఎం ను ఈ పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించి ఈ ప్రాంత అభివృద్ధికి చేయూతనీయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బొల్లెపల్లి కుమార్, సీపీఐ(ఎం) నాయకులు లావుడియా రాజు, గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, ఏరియా కార్యదర్శులు ఎద్దులూరి వెంకటేష్,ముచ్చపతి బాలయ్య, నాయకులు యండి.జహంగీర్,కడారి కృష్ణ, షాపోద్దీన్,బొల్లెపల్లి పరమేష్, పిట్టల బాలరాజు, నరసింహ, వెంకటస్వామి, మహేందర్, స్వామి, సత్యనారాయణ, శివ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహించుకోవాలి

- ఎస్పీ రాహుల్‌హెగ్డే



నవతెలంగాణ-సూర్యాపేట

నిబంధనలకు లోబడి వ్యాపారాలు నిర్వహిస్తూ వినియోగదారుల అభిరుచి మేరకు నాణ్యమైన, రుచికరమైన ఆహార పదార్థాలు అందించి వారి మన్ననలు పొందాలని ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం స్థానిక విద్యానగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన క్యూ ఫర్ క్వాలిటీ హోటల్ ను ప్రముఖ పారిశ్రామికవేత్త,సుధాకర్ పీవీసీ యండి మీలా మహదేవ్ తో కలసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. హోటల్ నిర్వాహకులు కోటగిరి సంతోష్, శ్యామల సందీప్ లు మాట్లాడుతూ నాణ్యమైన ఆహార పదార్థాలకు చిరునామాగా క్యూ హోటల్ ను నూతనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. తమ హోటల్‌లో చిన్నారుల అభిరుచి మేరకు ప్రత్యేక ఆహార పదార్థాలతో పాటు సాలడ్స్, సూప్స్, ఇండియన్, చైనీస్, తందూరి రకరకాల ఆహార పదార్థాలు లభిస్తాయన్నారు. ఉత్తమ అనుభవం కలిగిన స్టెఫ్స్ తో అంతర్జాతీయ ప్రమాణాలతో సామాన్యులకు అందుబాటు ధరల్లో మా హోటల్లో ఆహార పదార్థాలు అందించనున్నట్లు తెలిపారు.సూర్యాపేట పట్టణ పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్, కోటగిరి రాధాకృష్ణ, సాంబశివరావు, డాక్టర్ రామ్మూర్తి,డాక్టర్ యశ్వంత్ రెడ్డి, తోట శ్యాంప్రసాద్, పెద్దిరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.



మేడేను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడేను విజయవంతం చేద్దామని సీఐటీయూ నడిగూడెం మండల ప్రధాన కార్యదర్శి చిక్కుళ్ళ ఉపేందర్ అన్నారు. ఆదివారం నడిగూడెం మండలపరిధిలోని వేణుగోపాలపురంలో ఆ సంఘ నూతన గ్రామ కమిటీని ఎన్నుకొని ఆయన మాట్లాడారు . వివిధ రంగాల్లో పనిచేస్తున్న అసంఘటిత కార్మికులకు వెల్ఫేర్ బోర్డు నుంచి వచ్చే సంక్షేమ పథకాల గురించి ఆయన వివరించారు. కార్మికులు అందరూ ఐక్యంగా ఉన్నప్పుడే సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఆ సంఘ గ్రామ కమిటీ నూతన అధ్యక్షుడుగా నార్ల శ్రీను,ఉపాధ్యక్షుడిగా కోళ్లపూడి వెంకన్న,కార్యదర్శిగా కొచ్చర్ల వీరస్వామి,కోశాధికారిగా చెవుల కృష్ణ కమిటీ సభ్యులుగా ఎద్దుల శ్రీను, శేఖర్, గోలి రామకృష్ణ ,నార్ల వెంకన్న అంజనేయులు ,నాగేంద్రబాబు, క్రాంతికుమార్,రాములను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



నిజాయితీగా పనిచేసే జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-నకిరేకల్

రానున్న పార్లమెంటు ఎన్నికల్లో నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. ఆదివారం పట్టణంలోని రెహమత్‌నగర్‌లో ఇంటింటికి తిరుగుతూ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నికరంగా ప్రజల కోసం నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థికి అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలన్నారు.బీజేపీ, బీఆర్ఎస్‌ల చరిత్ర ప్రజలందరికీ తెలుసన్నారు. ఎర్రజెండా మాత్రమే ప్రజల సమస్యలపై గళం విప్పుతుందన్నారు.కేంద్రంలో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజల కోసం పోరాడిది సీపీఐ(ఎం) మాత్రమేనని పేర్కొన్నారు.పోరాటాల ద్వారా అనేక సమస్యలు పరిష్కరించిన చరిత్ర ఎర్రజెండాకు ఉందన్నారు.బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. ప్రజల మధ్య తగాదాలను సృష్టించి పబ్బం గడుతున్న చరిత్ర బీజేపీకి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు చెనగాని నాగమణి, సలీం, ఏర్పుల తాజేశ్వర్, శ్రీనివాస్, జమదగ్ని పాల్గొన్నారు.

అదేవిధంగా పదవ వార్డులో సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం పదో వార్డులో ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వంటెపాక వెంకటేశ్వర్లు, నాయకులు పన్నాల శశికళ, కొండ సాయన్న, గురుజా స్వరూప, ఇందిర, పద్మ, బాలస్వామి, శోభన్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ విస్తృత ప్రచారం



నవతెలంగాణ-మోటకొండూర్

మండల కేంద్రంలో ఆదివారం భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఇంటింటి ప్రచారం ప్రారంభించారు చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వంగపల్లి మహేందర్ కోరారు. ఈ సందర్భంగా చేయి గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

ఆలేరుటౌన్: ఆలేరు రెవెన్యూ డివిజన్ వెంటనే ఏర్పాటు చేస్తామని భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో పోటీ చేస్తున్న కాంగ్రెస్, సీపీఐ(ఎం), బీఆర్ఎస్, బీజేపీ, ఇతర అభ్యర్థులు స్పష్టమైన వైఖరి ప్రకటించాలని కోరుతూ ఆలేరు పట్టణంలో ఆదివారం సాయంత్రం వైఎస్ఎన్ గార్డెన్లో రెవెన్యూ డివిజన్ సాధన కమిటీ సభ్యులు సమావేశం ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోటీ చేసే అన్ని పార్టీల అభ్యర్థులు ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటుపై తమ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ డివిజన్ కావాల్సిన అన్ని అర్హతలు ఆలేరు పట్టణానికి ఉన్నాయని ముక్తకంఠంతో కోరారు. ఆలేరు రెవిన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తున్నామని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చి, అమలులో చిత్తశుద్ధి చూపించలేదని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎన్నికల ముందు రెవిన్యూ డివిజన్ వంద రోజులలో ఏర్పాటు చేస్తామని తెలిపారని వెంటనే అమలు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపు నూరి వీరేశం, కో కన్వీనర్ ఆర్ జనార్ధన్ , కల్లెపు అడవయ్య, కె ఉప్పలయ్య ,ఎండి సలీం, సిహెచ్ వెంకటేష్ సభ్యుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం

- కాంగ్రెస్‌లో ఆరుగురు బీఆర్ఎస్ కౌన్సిలర్లు చేరిక
- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

కాంగ్రెస్‌తోనే పేదలకు న్యాయం జరుగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో మున్సిపాలిటీలోని ఆరుగురు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు రాజగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అదే విధంగా మున్సిపాలిటీ, మండలపరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. చేరిన వారికి ఆయన కాంగ్రెస్‌పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో తెలంగాణ ప్రజలు నిరాశతో ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్‌పార్టీ పేదలపార్టీ అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చిందని విమర్శించారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఒక్క పార్లమెంట్ సీటూ గెలవదన్నారు. భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి చేయి గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు కోరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీ, బండమీది మల్లేశం, బొడిగె అరుణబాలకృష్ణగౌడ్, సుల్తాన్ రాజు, ఎమ్.డి.బాబాషరీఫ్, లక్కారం మాజీ సర్పంచ్ పాశం సంజయ్‌బాబుతో పాటు మరికొంతమంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపీపీ తాడూరి వెంకట్‌రెడ్డి, బ్లాక్, మున్సిపాలిటీ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహాగౌడ్, బోయ దేవేందర్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



నవతెలంగాణ-బీబీనగర్

భువనగిరి పార్లమెంట్ పారిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్‌ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ కోరారు. ఆదివారం బీబీనగర్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. దేశంలో మతాన్ని అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తూ ప్రజల్ని మోసం చేస్తూ కులాలు మతాల మధ్య రాజ్యాంగ హక్కులను కాలరాస్తు ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రైవేటుపరం చేస్తూ పెట్టుబడిదారీ వ్యవస్థకు కొమ్ముకాస్తున్న పార్టీలను ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. భువనగిరి పార్లమెంట్ పరిధిలోని విద్యా, వైద్యం, కార్మిక, నిరుద్యోగ సమస్యలపై అనేక పోరాటాల చేసి పోరాటాలే ఊపిరిగా విద్యార్థి ఉద్యమం నుండి యువజన ప్రజా సమస్యలపై జిల్లా వ్యాప్తంగా పాదయాత్ర నిర్వహించి ఇండ్ల స్థలాల పోరాటం నిర్మించి విజయాలను సాధించిన భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్‌ని గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల బరిలో ఉన్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రజా సమస్యల పట్ల ఎటువంటి అవగాహన లేకుండా మద్యం, డబ్బు బలంతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆయన అన్నారు. భువనగిరి పార్లమెంటు పరిధిలో తెలంగాణ సాయుధ పోరాట విజాయలను స్మరిస్తూ మతతత్వ, పెట్టుబడిదారీ వ్యవస్థల, అభివృద్ధి కోసం పనిచేస్తున్న పార్టీలను ఓడించాలని అన్నారు. శ్రీ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, మాజీ మండల కార్యదర్శి బందారు శ్రీరాములు, మండల కార్యదర్శి వర్గ సభ్యులు టంటం వెంకటేష్, నాయకులు మంద కిరణ్, మాదారం శివ, తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో రూ.11.07 కోట్లునగదు, మద్యం,ఇతర వస్తువుల స్వాధీనం



- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్గొండటౌన్

పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లావ్యాప్తంగా పటిష్టమైన తనిఖీలు నిర్వహిస్తూ 11.07కోట్ల పైబడి నగదు,మద్యం,ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామని ఎస్పీ చందనా దీప్తి ఆదివారం పేర్కొన్నారు. ఎన్నికలు నేపథ్యంలో అంతరాష్ట్ర సరిహద్దు వెంటనిఘా ఉంచామని, సరిహద్దు వెంట, వాడపల్లి, అడవిదేవులపల్లి టెయిల్‌పాండ్, నాగార్జునసాగర్ అంతర్రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్ట్‌లు ఏర్పాటు చేసి అక్రమ రవాణాను అడ్డుకుంటున్నామని తెలిపారు.ఆంధ్రా రాష్ట్ర అధికారులతో సమన్వయంతో పని చేస్తూ అంతరాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్‌లకు అనుబంధంగా అంతర్ జిల్లా సరిహద్దు చెక్‌పోస్ట్‌లు ఎన్‌హెచ్ 65 పై కేతెపల్లి టోల్‌ప్లాజా, చిట్యాల పోలీసుస్టేషన్ వట్టిమర్తి వద్ద,మాల్ వద్ద,డిండి పోలీసుస్టేషన్ పరిధిలో ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.పారామిలిటరీ సిబ్బంది, ఇతరశాఖలకు చెందిన ధికారుల సహాయంతో జిల్లా అంతటా ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికలకోడ్ అమలులోకి వచ్చిన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లావ్యాప్తంగా రూ.11 కోట్లపై బడి నగదు,మద్యం,ఇతర వస్తువులు సీజ్ చేశామని తెలిపారు.

IN THE HON'BLE COURT OF THE ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT COURTS: AT : HAYATHNAGAR.
I.A.No. 1092 OF 2021
IN
O.S No. 577 OF 2021

Between:
Sri. PESARA SAI VINITH REDDY AND OTHERTS
... PETITIONERS/PLAINTIFFS
AND
M/S. KALPATARUVU HOUSING PRIVATE LIMITED AND OTHERS
..RESPONDENTS/DEFENDANTS

COURT NOTICE

To,
R2. Gottam Venkateswara Rao, S/o; Kotaiah, Aged: 65 years, Occ: Business, R/o: Flat no. 5, Adarsh Vihar Apartments, Opp: New MLA Quarters, Hyderabad
R3. Gutha Srinivasa Rao, S/o: Anantharamaiah, Aged: 56 years, Occ: Employee, R/o: Kamepalli Village, Singareni Mandal, Khammam District
R4. Kondaparthi Narsimha Rao, S/o: Narayana, Aged: 61 years, Occ: Employee, R/o: Same as defendant no. 3
R5. Koruprolu Srirama Rao, S/o: Venkateshwerlu, Aged: 52 years, Occ; Employee, R/o: same as defendant no. 3
R6. V. Venkat Reddy, S/o: V. Narsi Reddy, Aged: 46 years, Occ: Agriculture, R/o: Pochampally Village & Mandal, Nalgonda District
R7. K. Narsi Reddy, S/o: Ramachandra Reddy, Aged: 47 years, Occ: Agriculture, R/o: same as defendant no. 6
R8. R. Chandra Shekhar Reddy, S/o: R Sathi Reddy, Aged: 60 years, Occ: Agriculture, R/o: same as defendant no. 6
R9. M. Raju Reddy, S/o: Venkat Reddy, Aged: 52 years, Occ: Agriculture, R/o: Maddivarigudem Village, same as defendant no. 6
R10. Singireddy Srinivas Reddy, S/o: S. Penta Reddy, Aged: 72 years, Occ: Business, R/o: same as defendant no. 3

Please take notice that the above-named Petitioners filed the petition against you all for passing an Ad-interim injunction restraining you from interfering with the peaceful possession of the Petition Schedule Property by the petitioner, pending disposal of the suit and that the Hon'ble Court was pleased to direct issuance of the notice on you vide paper publication. Hence take notice that the above petition stood posted to 8.5.2024 at 10.30 AM before the above Hon'ble Court and directed you to appear either in person or through Advocate failing which the matter will be heard in your absence.

(BY ORDER OF THE COURT)
M. VENKATESWER RAO
ADVOCATE,
Office # 16-11-16/86/B, Sripuram colony. Malakpet, Hyderabad - 500036 (TS)
Mobile: 9394552685

IN THE HON'BLE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT COURTS: AT: HAYATHNAGAR
O.S No. 577 OF 2021

Between:
Sri. PESARA SAI VINITH REDDY AND OTHERTS
... PLAINTIFFS
AND
M/S. KALPATARUVU HOUSING PRIVATE LIMITED AND OTHERS
... DEFENDANTS

COURT NOTICE

To,
D2. Gottam Venkateswara Rao, S/o; Kotaiah, Aged: 65 vears, Oce: Business, R/o: Flat no. 5, Adarsh Vihar Apartments, Opp: New MLA Quarters, Hyderabad
D3. Gutha Srinivasa Rao, S/o: Anantharamaiah, Aged: 56 years, Oce: Employee, R/o: Kamepalli Village, Singareni Mandal, Khammam District
D4. Kondaparthi Narsimha Rao, S/o: Narayana, Aged: 61 years, Occ: Employee, R/o: Same as defendant no. 3
D5. Koruprolu Srirama Rao, S/o: Venkateshwerlu, Aged: 52 years, Occ; Employee, R/o: same as defendant no. 3
D6. V. Venkat Reddy, S/o: V. Narsi Reddy, Aged: 46 years, Oce: Agriculture, R/o: Pochampally Village & Mandal, Nalgonda District
D7. K. Narsi Reddy, S/o: Ramachandra Reddy, Aged: 47 years, Occ: Agriculture, R/o same as defendant no. 6
D8. R. Chandra Shekhar Reddy, S/o: R Sathi Reddy, Aged: 60 years, Oce: Agriculture, R/o: same as defendant no. 6
D9. M. Raju Reddy, S/o: Venkat Reddy, Aged: 52 years, Occ: Agriculture, R/o: Maddivarigudem Village, same as defendant no. 6
D10. Singireddy Srinivas Reddy, S/o: S. Penta Reddy, Aged: 72 years, Occ: Business, R/o: same as defendant no. 3

Please take notice that the above-named plaintiffs filed the above suit against you all for passing a Judgment and decree of Declaring the following Sale Deeds No. 3172/1996 3174/1996, 3175/1996, 29134/2006, 29135/2006 and AGPA no. 3236/2016 as null, void without title and are not binding in rem and that the Hon'ble Court was pleased to direct issuance of the notice on you vide paper publication. Hence take notice that the above suit stood posted to 8.5.2024 at 10.30 AM before the above Hon'ble Court and directed you to appear either in person or through Advocate failing which the matter will be heard in your absence.

(BY ORDER OF THE COURT)
M. VENKATESWER RAO
ADVOCATE,
Office # 16-11-16/86/B, Sripuram colony, Malakpet, Hyderabad - 500036 (TS)
Mobile: 9394552685

IN THE HON'BLE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT COURTS: AT : HAYATHNAGAR
I.A.No. 1091 OF 2021
IN
O.S No. 577 OF 2021

Between:
Sri. PESARA SAI VINITH REDDY AND OTHERTS
...PETITIONERS/PLAINTIFFS
AND
M/S. KALPATARUVU HOUSING Private Limited And Others
..RESPONDENTS/DEFENDANTS

COURT NOTICE

To,
R2. Gottam Venkateswara Rao, S/o; Kotaiah, Aged: 65 years, Occi Business, R/ Flat no. 5, Adarsh Vihar Apartments, Opp: New MLA Quarters, Hyderabad
R3. Gutha Srinivasa Rao, S/o: Anantharamaiah, Aged: 56 years, Occ: Employee, R/ot Kamepalli Village, Singareni Mandal, Khammam District
R4. Kondaparthi Narsimha Rao, S/o: Narayana, Aged: 61 vears, Occ: Employee, R/os Same as defendant no. 3
R5. Koruprolu Srirama Rao, S/o: Venkateshwerlu, Aged: 52 years, Occ, Employee. R/o: same as defendant no. 3
R6. V. Venkat Reddy, S/or V. Narsi Reddy, Aged: 46 vears, Oce: Agriculture, R/o Pochampally Village & Mandal, Nalgonda District
R7. K. Narsi Reddy, S/o: Ramachandra Reddy, Aged: 47 years, Oce: Agriculture, R/ same as defendant no. 6
R8. R. Chandra Shekhar Reddy, S/o: R Sathi Reddy, Aged: 60 years, Oce: Agriculture, R/o: same as defendant no. 6
R9. M. Raju Reddy, S/o: Venkat Reddy, Aged: 52 years, Occ: Agriculture, Ro Maddivarigudem Village, same as defendant no. 6
R10. Singireddy Srinivas Reddy, S/o: S. Penta Reddy, Aged: 72 years, Occ: Business, R/o: same as defendant no. 3

Please take notice that the above-named Petitioners filed the petition against you all for passing an Ad-interim injunction restraining you from alienating the Petition Schedule Property pending disposal of the suit and that the Hon'ble Court was pleased to direct issuance of the notice on you vide paper publication. Hence take notice that the above petition stood posted to 8.5.2024 at 10.30 AM before the above Hon'ble Court and directed you to appear either in person or through Advocate failing which the matter will be heard in your absence.

(BY ORDER OF THE COURT)
M. VENKATESWER RAO
ADVOCATE,
Office # 16-11-16/86/B, Sripuram colony, Malakpet, Hyderabad - 500036 (TS)
Mobile: 9394552685



ఎంపీ ఎన్నికల్లో ఏ పార్టీకి మద్దతివ్వాలో ఇంకా నిర్ణయించుకోలే

నవతెలంగాణ-చండూరు

రాష్ట్రంలో ఎంపీ ఎలక్షన్‌లో ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలో పార్టీ ఇంకా నిర్ణయం కాలేదని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో ఏ పార్టీతో పొత్తు లేదన్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పదేండ్ల కేసీఆర్ నియంత పాలన అంతం చేయడంలో టీడీపీ కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు.ఏపీలో జగన్ మళ్లీ గెలుస్తాడని కేసీఆర్ మాట్లాడడం, టీడీపీపై ఉన్న అక్కసు మరోసారి బయటపడిందని తెలిపారు. చంద్రబాబు అరెస్టు విషయంలో కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలతో అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు క్రరు కాల్చి వాతపెట్టినా కేసీఆర్‌కు బుద్ధి రాలేదన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్‌కు ఘోర పరాభవం తప్పదని హెచ్చరించారు.టీడీపీ అధికారం కోల్పోయి 20 ఏండ్లు అయినా తెలంగాణలో బలమైన క్యాడర్ ఉందని.. బీఆర్ఎస్ అధికారం కోల్పోయి రోజులు గడవక ముందుకే ఖాళీ అవుతుందని పేర్కొన్నారు.ఐదేండ్లవుతున్నా రుణమాఫీ చేయని బీఆర్ఎస్ పార్టీ మూడు నెలలకే రైతు రుణమాఫీ చేయలేదని మాట్లాడడం సిగ్గుచేటన్నారు.ఈ సమావేశంలో పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానంపై పార్టీ నాయకులతో కలిసి చర్చించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ పార్టీ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు,అధికార ప్రతినిధి ఎండీ షరీఫ్, మండలఅధ్యక్షులు ఎర్రజెల్ల లింగయ్య,బడుగు లక్ష్మయ్య,ఏర్పుల సుదర్శన్, దోమలవెంకన్న,నెట్టు శ్రీకాంత్, నాయకులు గంట అంజయ్య,పొడుపంగి సైదులు,అవ్వారి సుబ్బారావు,పుప్పాల యాదయ్య, తోకల యాదయ్య, మారగోని పాపయ్య,నల్ల పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రధాన జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు దేవరకొండ నల్లగొండ జిల్లా
O.S.No.668/2022

Between:
1. ఇస్లావత్ @ నేనావత్ రజిత భర్త: కీ.శే.శంకర్
2. నేనావత్ హర్షిత D/o. కీ.శే.శంకర్

అందరి నివాసం నేనావత్ తండ,పెద్దఅడిశర్ల పల్లి మండలం, నల్లగొండ జిల్లా.
....వాదులు (Plaintiffs)
మరియు
1. తహసిల్దార్ కమ్ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ పెద్దఅడిశర్లపల్లి మండలం
2. అందరికి సంబంధించినది
....ప్రతివాదులు (Defendants)

వాదులు అయిన 1) ఇస్లావత్ @ నేనావత్ రజిత 2) నేనావత్ హర్షిత గార్లు కీ.శే. శంకర్ గారి వారసులుగా ధృవీకరించమని కోరుతూ పైన తెలిపినటువంటి ప్రతివాదులపై దేవర కొండ కోర్టులో దావా వేసి ఉన్నారు. అట్టి దావాలో ఎవరికైనా,ఏమైనా అభ్యంతరములు ఆపేక్షణలు ఉన్న యెడల 30.04.2024 రోజున ఉదయం 10.30 గం॥లకు పై కోర్టు యందు హాజరై మీ యొక్క అభ్యంతరములు తెలియజేయగలరు. లేని యెడల గౌరవ కోర్టువారు తదుపరి చట్టపరంగా చర్యలు గైకొనగలరని తెలియపరచనైనది.

(కోర్టువారి అనుమతితో)

ఇట్లు
మాడెం రాములు యాదవ్ న్యాయవాది
ఇం.నెం. 18-401/2,నదీశ్వరనగర్,
దేవరకొండ.నల్లగొండ జిల్లా,
సెల్:9440072713.

స్థలం: దేవరకొండ
తేది: 28.04.2024.



లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం చారిత్రాత్మక అవసరం

- తెలుగు రాష్ట్రాల సమాచార మాజీ ప్రధాన కమిషనర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-నకిరేకల్

దేశంలో నిర్వహించనున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడం చారిత్రాత్మక అవసర మని, సమాచార హక్కు చట్టం కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతు ందని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వర్రే వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం స్థానిక ఆర్యవైశ్య భవనంలో సమాచార హక్కు కాస్త సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమాచారహక్కు చట్టం 2005 పై అవగాహన సదస్సు సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎర్రమాద కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో సోనియాగాంధీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం, విద్యాహక్కుచట్టం, గృహహింస చట్టం, ఉపాధి హామీచట్టాం ఇలా అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టారన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో సాగుతున్న పాలన ప్రజల మెప్పు పొందుతుందన్నారు.ఆరు గ్యారెంటీ పథకాలను స్వల్పవ్యవధిలోనే అమలు చేసిన తీరు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు. భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి గెలుపునకు ఆర్టీఐ కార్యకర్తలు తమ వంతు సహకారం అందించాలన్నారు. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్‌గాంధీ విజన్‌ను ముందుకు తీసుకుపోయే విధంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ పాలన ఉందన్నారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత ఉండేందుకు ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందించేందుకు సమాచార హక్కు చట్టం వచ్చిందన్నారు.సమాచారహక్కు చట్టం అమల్లోకి వచ్చినప్పటి నుంచి పాలనలో పారదర్శకత, అధికారుల్లో జవాబుదారితనం పెరిగిందన్నారు.అదే సమయంలో ప్రజలు చైతన్యవంతం అయ్యారన్నారు. కొందరు కేంద్రంలో ఇండియా కూటమిని ఓడించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, మేధావి వర్గం ఆ ప్రయత్నాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర గౌరవ సలహాదారులు కోటగిరి దైవాదీనం, నల్లగొండ జిల్లా అధ్యక్షులు భైరు సైదులుగౌడ్, ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు ఎర్ర మాద హేమలత, రాష్ట్ర కమిటీ సభ్యులు గంధమల్ల జయంత్, బోగరి రామకృష్ణ, నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు గడ్డపాటి శంకర్ పాల్గొన్నారు.



జహంగీర్‌ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కట్టంగూర్

నిరంతరం ప్రజా సమస్యలపై పని చేస్తున్న ప్రజానాయకుడు,సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చినపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి పెంజర్ల సైదులు కోరారు. ఆదివారం ఆపార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పందేనపల్లి, మునుకుంట్ల, ముత్యాలమ్మగూడెం గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.బీజేపీ పాలనలో దేశంలో నిరుద్యోగం, ఆకలి, పేదరికం పెరిగిపోయిందని పేద ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని విమర్శించారు.రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తూ ప్రజాస్వామిక లౌకిక విలువలను పాతరవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో ప్రజల మధ్య విభజనలు తీసుకువచ్చి ప్రజల ఐక్యతకు విగాథం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఇలాంటి వారికి ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని కోరారు.కాంగ్రెస్ అవకాశవాద రాజకీయాలు చేస్తూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు.అవకాశవాద, మతోన్మాద రాజకీయాలను ఓడించి నిరంతరం ప్రజాసమస్యల పరిష్కారం కోసం ప్రజల అభివృద్ధి కోసం ఉద్యమిస్తున్న సీపీఐ(ఎం) సుత్తి కొడవలినక్షత్రం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ కట్టంగూర్ జోన్ కన్వీనర్ కట్ట బక్కయ్య,ఈదులూరు జోన్ కో కన్వీనర్ గుడుగుంట్ల రామకృష్ణ ,మండల కమిటీ సభ్యులు జాల రమేష్, ఊట్కూరి సుజాత శ్రీనివాస్, ఊట్కూరి యాదయ్య పన్నాల చిన్నవెంకులు, ఇస్తారి, యాదయ్య, ముస్కు రవీందర్,సర్వయ్య, అక్కినపల్లి నర్సింహ, సోమయ్య పాల్గొన్నారు.



ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణం ప్లాస్టిక్ వాడకమే

- జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

నేడు ఉష్ణోగ్రతలు పెరగడానికి ప్రధాన కారణం ప్లాస్టిక్ వాడడం వల్లనే అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి నన్నూరి వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని వినూత్న జూనియర్ కళాశాలలో నిర్వహించిన నల్గొండ పట్టణ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. నేడు ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు పెరగడానికి ప్రధాన కారణాలు ప్లాస్టిక్‌ను అధికంగా వాడడం, చెట్లను నరికి వేయడం ద్వారా ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నాయన్నారు. ప్రజలు ప్రతిచిన్న అవసరానికి ప్లాస్టిక్ వాడటం కెమికల్స్ వాడడం అధికంగా వాహనాలని వాడడం ద్వారా వాటి నుండి వచ్చిన రసాయనిక కెమికల్స్ ద్వారా ఉష్ణోగ్రతలు పెరగడం జరుగుతుందని తెలిపారు. ప్రకృతి పరంగా లభిస్తున్న వాటిని వాడాలని మొక్కల్ని పెంచే విషయంలో ప్రజలు చైతన్యవంతులు కావాలన్నారు.రానున్న కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఎక్కువ ఉన్నందున ప్రజల్లో అవగాహన పెంచుకొని ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి మొక్కలను పెంచాలని జన విజ్ఞాన వేదిక నిరంతరం ప్రజలను మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రకృతిని కాపాడడం కోసం సైన్స్ విజ్ఞానాన్ని పెంచాలన్న ఆకాంక్షతో నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు వద్దిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక చేసే కార్యక్రమాలకు ప్రజలు మేధావులు విద్యార్థులు యువకులు సహకరించాలన్నారు.ప్రకృతి వైపరీత్యాలను అర్థం చేసుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైన్స్ పరంగా వచ్చే మార్పులను ఎప్పటికప్పుడు అర్థం చేసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లో మూఢనమ్మకాలని నమ్మొద్దన్నారు.దాని ద్వారా కొంతమంది ప్రజలను, అమాయకులను చేసి వారిని భయభ్రాంతులకు గురిచేస్తారని పేర్కొన్నారు.అలాంటి వారిని జనవిజ్ఞాన వేదిక ఎప్పటికప్పుడు చైతన్యవంతులు చేయడం కోసం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు జంజరాల సైదులు,నల్లగొండ పట్టణకన్వీనింగ్ కమిటీ సభ్యులు భైరి గౌతమి, సురేందర్, ప్రభాత్, రఘువరణ్, నరేష్, సునీల్, భాస్కరరావు, విజయ్‌కుమార్, కార్తీక్, కిరణ్ పాల్గొన్నారు.